రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :364 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 27 -ఆగస్టు - 2025

## పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ కీలక ఆదేశాలు

తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని,

భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన

జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు

ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం

కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు


2 లో

### ఈ నెల 30 నుంచి తెలంగాణ
# అసెంబ్లీ సమావేశాలు!

- ఈ నెల 29న మంత్రివర్గ సమావేశం
- ఈ సమావేశాల్లోనే ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ!
- కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు
- శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30 నుంచి జరిగే అవకాశం ఉంది. ఈ నెల 29న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నారు. ఆ తరువాత రోజు నుంచి శాసన సభ సమావేశాలు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు మొదటి రోజు సభలో సంతాపం ప్రకటించనున్నారు. ఈ సమావేశాల్లోనే - మిగతా 2 లో

### మహీంద్ర యూనివర్సిటీలో
# డ్రగ్స్ కలకలం

- ఒక్కరు కాదు ఇద్దరు కాదు 50మందికి అలవాటు
- సూరారంలోని మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం
- 50 మంది విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తున్న గుర్తించిన ఈగల్ టీమ్
- వర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అరెస్టు
- డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుల్లో ఇద్దరు విద్యార్థులు
- వీరి వద్ద నుంచి ప్యాకింగ్ సామగ్రి, డిజిటల్ తూకం యంత్రం, సెల్‌ఫోన్లు స్వాధీనం
- నైజీరియా వాసి నిక్‌కు భాస్కర్ అనే వ్యక్తి డబ్బులు పంపినట్లు గుర్తించారు



మేడ్చల్ జిల్లాలోని సూరారంలో మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం రేపింది. 50 మంది విద్యార్థులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. వర్సిటీ విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న నలుగురిని అరెస్టు చేశారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న నిందితుల్లో ఇద్దరు విద్యార్థులు కాగా, మరో ఇద్దరు జీడిమెట్లకి చెందిన అంబటి గణేశ్, శివకుమార్‌లుగా గుర్తించారు. వీరి వద్ద నుంచి 1.15 కిలోల గంజాయి, 47 గ్రాముల ఓజీవీడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. 50 మంది వరకు డ్రగ్స్ బానిసలు : ఈ విషయం మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసు దర్యాప్తులో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. అలాగే వీరి వద్ద నుంచి ప్యాకింగ్ సామగ్రి, డిజిటల్ తూకం యంత్రం, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. సూరారం, జీడిమెట్ల,

- మిగతా 2 లో

## పరిస్థితులకనుగుణంగా బ్యాంకర్లు తీరు మార్చుకోవాలి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం
- రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై సమీక్ష
- సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు
- ఎస్ఎల్‌బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని తెలిపారు
- అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు
- పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలూ చేపట్టాలని సూచించారు



సీజన్ ఆఖరులో రుణాలు ఇవ్వటం వల్ల రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, ఎంఎస్ఎంఈ, ఎస్‌హెచ్‌జీ రంగాలకు రుణ వితరణ లక్ష్యాలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలపై 232వ సమావేశంలో సమీక్షించారు. 231 ఎస్ఎల్‌బీసీలో తీసుకున్న నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టుపై సీఎం ఆరా తీశారు. వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రపెన్యూర్ కార్యక్రమం, 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు అంశంలో బ్యాంకుల సహకారంపై చర్చించారు. ఎస్ఎల్‌బీసీ సమావేశాలు రైతులు, ప్రజలు, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు ఉండాలని తెలిపారు.

**ఖరీఫ్‌లో ఇప్పటికే సగం గడిచిపోయింది :** రోటీన్ సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు, ఇండికేటర్లు కూడా రోటీన్‌గా - మిగతా 2 లో

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు



మంత్రులు అనిత, అచ్చెన్న కీలక సూచనలు


అల్పపీడన ప్రభావంతో ఉత్తరాంధ్రలో భారీగా కురుస్తున్న వర్షాలు

లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్న హోంమంత్రి అనిత

శ్రీకాకుళం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్నాయుడు

వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు ముమ్మరంగా కురుస్తుండటంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇప్పటికే పలు చోట్ల భారీ వర్షాలు పడుతుండటంతో హోం మంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని, అవసరమైతే తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలని - మిగతా 2 లో




## రాజస్థాన్‌లో బయటపడ్డ 201 మిలియన్ ఏళ్లనాటి జీవి అస్థిపంజరం!


2 లో

రాజస్థాన్ జైసల్మేర్‌లో బయటపడ్డ

201 మిలియన్ ఏళ్ల నాటి శిలాజం

డైనోసార్ల కన్నా పురాతనమైన

'ఫైటోసార్' జాతి జీవిగా గుర్తింపు

దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం

ఇదే తొలిసారని శాస్త్రవేత్తల వెల్లడి

భారతదేశ జురాసిక్ శిలల్లో ఈ జాతి

శిలాజం దొరకడం ఇదే మొదటిసారి

క్షేత్రస్థాయిలో పూర్తి తవ్వకాలకు సిద్ధమవుతున్న


జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

గ్రామస్థుల సమాచారంతో వెలుగులోకి

వచ్చిన చారిత్రక ఆవిష్కరణ

## ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

- మారుతి సుజుకీకి చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఆవిష్కరణ
- యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు
- ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూదన్న ప్రధాని నరేంద్ర మోదీ
- డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని మోదీ అన్నారు



యావత్ ప్రపంచం మొత్తం ఇప్పుడు భారత్ వైపు చూస్తోందని, ఈ సమయంలో ఏ రాష్ట్రం వెనుకబడి ఉండకూదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రతి రాష్ట్రం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మన దేశానికి వచ్చే ఇన్వెస్టర్లు ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక అయోమయం కావాలని అన్నారు. ఇందుకోసం అభివృద్ధి ఆధారిత, సుపరిపాలన విధానాలను

- మిగతా 2 లో

## అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు


2 లో

నిందితుడికి 50 ఏళ్ల జైలు శిక్ష

దళిత మైనర్ బాలికపై అత్యాచారం కేసు

నిందితుడు మహమ్మద్ ఖయ్యుంపై ఫోక్సో కేసు నమోదు

2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు

జడ్జి రోజా రమణి నిందితుడికి 51 ఏళ్ల జైలు ధ

శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు

అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో

20 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ కేసులో పదేళ్లు శిక్ష

## వైద్య రంగంలో కీలక ముందడుగు


2 లో

అతి తక్కువ ఖర్చుతో ఐఐటీ మద్రాస్ సరికొత్త ఆవిష్కరణ

యాంటీబయాటిక్ నిరోధకతను గుర్తించే మైక్రోఫ్లూయిడిక్ పరికరం

కేవలం 3 గంటల్లోనే ఫలితాలు వెల్లడి

అతి తక్కువ ఖర్చుతో తయారీ.. చిన్న క్లినిక్‌లలోనూ అందుబాటులోకి

ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకు సరైన చికిత్స అందించడంలో కీలకం

స్టార్టప్ ద్వారా వాణిజ్యపరంగా ఉత్పత్తికి ప్రణాళిక

# సంపాదకీయం

## బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదెవరు




దేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతుల పరిస్థితిని అంచనా వేయడానికి 1978%-%80లో నాటి ప్రభుత్వం మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ సిఫారసులను వ్యతిరేకిస్తూ అద్వానీ కమండల్ రథయాత్ర చేపట్టారు. ఈ యాత్ర వెనుక ఉన్నదెవరో బీసీలకు తెలియదనుకోవడం బీజేపీ భ్రమ. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన రెండు (1.విద్యా, ఉద్యోగాలలో, 2. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు) బీసీ బిల్లులకు అసెంబ్లీలో బీజేపీ మద్దతు ఇచ్చింది. కానీ పార్లమెంటులో మాత్రం మద్దతు ఇవ్వకుండా, 9వ షెడ్యూల్‌ను సవరించడానికి అవకాశం లేదంటూ ద్వంద్వ నాటకాలు ఆడుతోంది. ఇది అమిత్ షా ఆడిస్తున్న డ్రామా. నిజంగా బీసీలపై బీజేపీ సానుకూలంగా ఉంటే ప్రస్తుత పరిస్థితుల్లో 9వ షెడ్యూల్‌ను సవరించే అవకాశం ఆ పార్టీయే తీసుకోవాలి. అది కుదరనప్పుడు బీజేపీ నియమించిన గవర్నర్ చేత బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్సును తీసుకురావాలి. ఇప్పటికే ఈ అంశమై రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఒక విప్లవ జ్యోతిని రగిలించారు.బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే ఉద్దేశం బీసీ అని చెప్పుకుంటున్న ప్రధానికి, బీజేపీకి లేదు. మండల్ కమిషన్ సిఫారసుల అమలు గురించి చెబుతూ 7, ఆగస్టు 1990లో నాటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో ఒక చరిత్రాత్మక ప్రకటన చేశారు. ఇది అగ్రకులాలకు, బీజేపీకి మింగుడుపడలేదు. ఈ వ్యతిరేకతతో మూడు నెలల్లోనే వీపీ సింగ్ ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టింది. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీలందర్నీ కాంగ్రెస్ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చే ప్రయత్నం చేసింది. కానీ దాన్ని విచ్ఛిన్నం చేసేందుకు 'హిందూ బీసీలు, మైనార్టీ బీసీలు వేరు వేరు' అంటూ కులాన్ని, మతాన్ని బీజేపీ వేరు చేసి చూపిస్తున్నది. బీసీలకు ఇచ్చే రిజర్వేషన్లలో మాత్రమే కులాలు, మతాలు వేరు కనిపిస్తున్నాయా? ముస్లింలు మనుషులు కారా! మరి హిందూ మతంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి, క్రిస్టియన్ మతంలో చేరిన అవే కులాలకు రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు, ముస్లింలలో ఉన్న పేదలకు రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటి?రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఎన్నోసార్లు దాన్ని సవరించారు. ప్రతి ప్రభుత్వమూ ఓట్ల కోసం ఈ విధానాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంది. 50 శాతం పరిమితి దాటి 60 శాతం రిజర్వేషన్లు దేశంలో అమలవుతాయని 2019లో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వానికి, సుప్రీంకోర్టుకు తెలియదనుకోవాలా? ఓబీసీలకు ఒక న్యాయం, అగ్రకులాలకు ఒక న్యాయం ఉంటుందా? ఇదెక్కడి ప్రజాస్వామ్య తీర్పు? ప్రధాని మోదీ మాత్రం తన కులాన్ని ఓసీ నుంచి బీసీగా మార్చుకోవచ్చు కానీ, అసలైన హిందూ ఓబీసీలకు మాత్రం విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో రిజర్వేషన్లు ఇవ్వరా?! బీసీ, ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీ చిత్తశుద్ధితో సహకరించాలి. లేదంటే ముమ్ముందు ఆ పార్టీకి రాష్ట్రంలో రాజకీయ మనుగడే ప్రశ్నార్థకమయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

## పరిస్థితులకనుగుణంగా బ్యాంకర్లూ తీరు మార్చుకోవాలి

**మొదటిపేజీ తరువాయి –** మారుతున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. ఖరీఫ్‌లో ఇప్పటికే సగం సమయం గడిచిపోయిందని ఈ పాటికే రైతులకు రుణాలు, ఇన్‌పుట్ ఇవ్వాల్సి ఉందని స్పష్టం చేశారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా బ్యాంకర్లూ తమ తీరు మార్చుకోవాల్సి ఉందని సూచించారు. జీఎస్టీలో సంస్కరణల్ని కేంద్రం తీసుకు వచ్చిందని, నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు వచ్చేస్తున్నాయని వెల్లడించారు. బ్యాంకులు, పబ్లిక్ పాలసీలు ఎప్పుడూ ప్రజల్ని నియంత్రించకూడదని, తదుపరి సంస్కరణల దిశగా ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు.

**కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలి :** అమెరికా, చైనా లాంటి దేశాలకు సవాలు విసిరేలా మన ఆర్థిక వ్యవస్థ తయారు అవుతోందని తెలిపారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కొత్త ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని అన్నారు. 2047 నాటికి బలమైన ఆర్థిక వ్యవస్థగా భారత్ తయారవుతుందని స్పష్టం చేశారు. ఫాల్స్ లెండింగ్ చేయాలని ఎవరూ సిఫార్సు చేయరని, ఉత్పాదకత లేని రుణాలు కూడా మంచివి కావని వెల్లడించారు.

**పేదల కోసమే ఆలోచిస్తా :** పేదలు-ధనికుల మధ్య అంతరాలు తగ్గేందుకు అవసరమైన చర్యలనూ చేపట్టాలని సూచించారు. ఆర్థికశాస్త్రం చదివిన విద్యార్థిగా, ప్రజాప్రతినిధిగా పేదల గురించి తాను ఆలోచన చేస్తున్నానని అన్నారు. ఓ దశలో సంపద సృష్టి కోసం, పరిశ్రమల కోసం దావోస్ లాంటి ప్రాంతాల్లో విస్తృతంగా తిరిగానని గుర్తు చేశారు. దేశంలో సంపద సృష్టి, ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు సమిష్టిగా పని చేయాలని తెలిపారు.

కాగా ఖరీఫ్ సీజన్‌లో రూ. 1,80,540 కోట్ల రుణ లక్ష్యానికిగానూ జూన్ నాటికి రూ. 94,666 కోట్ల మేర బ్యాంకులు రుణాలను ఇచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా కౌలు రైతులకు రూ. 985 కోట్ల రుణాల్ని మంజూరు చేశాయి. ఎంఎస్‌ఎంఈ రంగానికి రూ. 49,831 కోట్లు, విద్యారంగానికి రూ. 252 కోట్లు, హౌసింగ్?కు రూ. 1,146 కోట్ల రుణాలు మంజూరు చేశాయి. పునరుద్పాదక ఇంధన రంగానికి రూ. 125 కోట్ల మేర రుణ మంజూరు చేశారు. స్వయం సహాయ సంఘాలకు రూ. 5,937 కోట్లు, ముద్రా రుణాల కింద రూ. 3189 కోట్లు బ్యాంకులు మంజూరు చేశాయి.



## రాజస్థాన్‌లో బయటపడ్డ 201 మిలియన్ ఏళ్లనాటి జీవి అస్థిపంజరం!

**మొదటిపేజీ తరువాయి –**
రాజస్థాన్‌లోని జైసల్మేర్ జిల్లాలో అరుదైన ఆవిష్కరణ వెలుగుచూసింది. 201 మిలియన్ సంవత్సరాల క్రితం జీవించిన ఒక ప్రాచీన జీవి అస్థిపంజరం బయటపడింది. శాస్త్రవేత్తల అంచనా ప్రకారం ఇది డైనోసార్ల కంటే పురాతనమైన 'ఫైటోసార్' అనే సరీసృపానికి చెందినది. దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం, భారతదేశంలోని జురాసిక్ కాలం నాటి శిలల్లో ఈ జాతి శిలాజం దొరకడం ఇదే తొలిసారి కావడంతో ఈ ఆవిష్కరణకు ఎంతో ప్రాధాన్యం ఏర్పడింది.ఫతేగఢ్ సబ్‌డివిజన్ పరిధిలోని మేఘా గ్రామంలో ఉన్న ఒక చెరువు సమీపంలో గ్రామస్థులకు ఈ శిలాజం కనిపించింది. వారు ఆగస్టు 21న అధికారులకు సమాచారం అందించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సీనియర్ భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ నారాయణ్ దాస్ ఇని?యా ఆ ప్రాంతాన్ని పరిశీలించి, అది జురాసిక్ కాలం నాటి శిలాజమేనని ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం జోధ్‌పూర్‌లోని జేఎన్‌వీయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ డీన్ డాక్టర్ వి.ఎస్. పరిహార్ నేతృత్వంలోని బృందం దీనిపై లోతైన అధ్యయనం ప్రారంభించింది.ఈ శిలాజం గురించి డాక్టర్ పరిహార్ మాట్లాడుతూ, "ఇది ఫైటోసార్ జాతికి చెందినది. మొసలి ఆకారంలో ఉండే ఈ సరీసృపాలు డైనోసార్ల కన్నా ముందు, అంటే లేట్ ట్రయాసిక్, ఎర్లీ జురాసిక్ కాలంలో జీవించాయి. దీని పొడవు సుమారు 1.5 నుంచి 2 మీటర్లు ఉంటుంది" అని వివరించారు. ఈ జీవి వెన్నెముకను పరిశీలించినప్పుడు, ఆధునిక మొసళ్లతో బలమైన పోలికలు ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ప్రస్తుతం ఈ శిలాజం లభించిన ప్రదేశం చుట్టూ కంచె వేసి రక్షణ కల్పిస్తున్నారు.ఈ ఆవిష్కరణపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) పూర్తిస్థాయిలో తవ్వకాలు చేపట్టి, సమగ్ర అధ్యయనం చేయనుంది. "దాదాపు పూర్తి అస్థిపంజరం లభించడం చాలా కీలకమైన విషయం. ఇక్కడ మరింత లోతుగా తవ్వకాలు జరిపితే ఇతర జీవుల శిలాజాలు కూడా బయటపడే అవకాశం ఉంది" అని డాక్టర్ ఇని?యా అభిప్రాయపడ్డారు.జైసల్మేర్ ప్రాంతం ప్రాచీన జీవుల శిలాజాలకు పెట్టింది పేరు. గతంలో థాయియాత్ సమీపంలో డైనోసార్ల పాదముద్రలు, ఆకల్ గ్రామంలో 180 మిలియన్ సంవత్సరాల నాటి చెట్ల శిలాజాలు లభించాయి. వాటిని ఇప్పుడు 'వుడ్ ఫాసిల్ పార్క్'లో భద్రపరిచారు. ఈ ప్రాంతంలో దొరికిన చారిత్రక అవశేషాల కారణంగా జేఠ్వాయ్ కొండ, థాయియాత్, లాఠీ అనే మూడు ప్రదేశాలను 'డైనోసార్ల గ్రామాలు' అని పిలుస్తారు. ఒకప్పుడు ఇక్కడ జరిగిన మైనింగ్ వల్ల కొన్ని శిలాజాలు ధ్వంసమైనా, ప్రభుత్వం ప్రస్తుతం తవ్వకాలను నిలిపివేసి

## ఏ రాష్ట్రానికి వెళ్లాలో అర్థం కాక ఇన్వెస్టర్లు అయోమయం అవ్వాలి

**మొదటిపేజీ తరువాయి –** రూపొందించేందుకు అన్ని రాష్ట్రాలు పోటీపడాలని కోరారు. గుజరాత్‌లో రెండో రోజు పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, స్వదేశీ మనకు లైఫ్ మంత్రమని అన్నారు. డబ్బులు ఎవరు పెట్టినా సరే పని మాత్రం భారతీయులతోనే జరగడమే స్వదేశీ మంత్రమని అన్నారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి 500శాతానికి పెరిగిందని మోదీ అభినందించారు. ముఖ్యంగా మొబైల్ ఉత్పత్తి 2,700శాతం, రక్షణ రంగ ఉత్పత్తులు 200 శాతానికి పెరిగాయని గుర్తు చేశారు. మేకిన్ ఇండియాకు ఇదో గొప్పరోజని, ఇక్కడ తయారైన వాహనాలు వందలాది దేశాలకు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు."భారత్‌కు అద్భుతమైన ప్రజాస్వామ్య శక్తి ఉంది. ఇంకా మనకు భౌగోళిక పరిస్థితి అదనపు ప్రయోజనం. ముఖ్యంగా భారీ సంఖ్యలో నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ భారత్ సొంతం. ఫలితంగా పరస్పరం ప్రయోజనాలు కలుగుతాయి. జపాన్?కు చెందిన సుజుకీ సంస్థ భారత్?లో తయారీ చేస్తుంది. ఇక్కడ తయారీ చేసిన కార్లను జపాన్?కు తిరిగి ఎగుమతి చేస్తున్నాం. ఇది కేవలం భారత్?-జపాన్? మధ్య సంబంధాలను బలోపేతం చేయడమే కాకుండా ప్రపంచానికి భారత్?పై ఉన్న నమ్మకాన్ని ప్రదర్శిస్తోంది. మారుతీ సుజుకీ లాంటి సంస్థలు మేకిన్? ఇండియాకు ప్రచారకర్తలు. ఇక్కడ రూపొందించిన ఎలక్ట్రిక్ వాహనాలు మేడిన్? ఇండియా అని రాసి అనేక దేశాలకు ఎగుమతి అవుతాయి.""గణేశ్ ఉత్సవ్ సందర్భంగా మేక్ ఇన్ ఇండియాలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇవాళ్టి నుంచి దేశీయంగా రూపొందించిన విద్యుత్ వాహనాలు 100 దేశాలకు ఎగుమతి అవుతాయి. విద్యుత్ వాహనాల్లో బ్యాటరీ తయారీ ముఖ్యమైన అంశమని మనందరికీ తెలుసు. కొన్నేళ్ల క్రితం వరకు బ్యాటరీలను దిగుమతి చేసుకున్నాం. విద్యుత్ వాహనాల తయారీని బలోపేతం చేయడానికి భారత్‌లోని బ్యాటరీలను ఉత్పత్తి చేయాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే 2017లో టీడీఎస్‌జీ బ్యాటరీ యూనిట్‌కు శంకుస్థాపన చేశాం. భారత్‌కు ప్రజాస్వామ్య శక్తితో పాటు జనాభా అనుకూలత ఉంది. అధిక సంఖ్యలో నైపుణ్యంతో కూడిన మానవవనరులు అందుబాటులో ఉన్నారు. భారత్‌లో పెట్టుబడి పెడితే భాగస్వామ్యం అయిన ప్రతిఒక్కరికీ లాభదాయకమే" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతకుముందు మారుతి సుజుకీ సంస్థకు చెందిన తొలి ఎలక్ట్రిక్ వాహనం ఈ-విటారాను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. సుజుకీ, తోషిబా, డెన్సో సంస్థలు సంయుక్తంగా నిర్మించిన లిథియం అయాన్ బ్యాటరీ తయారీ యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం హన్‌సల్‌పూర్‌లో ఉన్న మారుతి సుజుకీ కార్ల తయారీ యూనిట్‌లో మోదీ కలియతిరిగారు. ఈ-విటారాకు సంబంధించిన విశేషాలతో పాటు ప్లాంట్‌లో ఉపయోగిస్తున్న ఆధునిక సాంకేతికతను కంపెనీ ప్రతినిధులు మోదీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని వెంట గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో పాటు మంత్రులు పాల్గొన్నారు. దేశీయంగా రూపొందించిన ఈ-విటారాను జపాన్ సహా 100కుపైగా దేశాలకు ఎగుమతి చేస్తామని మారుతి సుజుకీ కంపెనీ తెలిపింది. ఐరోపాలో జరిగిన ప్రదర్శనలో మారుతి సుజుకీ సంస్థ తొలిసారి ఈ-విటారాను ప్రపంచానికి పరిచయం చేసింది.

## వైద్య రంగంలో కీలక ముందడుగు

**మొదటిపేజీ తరువాయి –** వైద్య రంగంలో రోగ నిర్ధారణను వేగవంతం చేసే దిశగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), మద్రాస్ పరిశోధకులు ఒక కీలక ముందడుగు వేశారు. బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్స్ పనిచేస్తున్నాయో లేదో (యాంటీబయాటిక్ నిరోధకత) కేవలం 3 గంటల్లోనే గుర్తించగల ఒక వినూత్నమైన, చౌకైన పరికరాన్ని అభివృద్ధి చేశారు. ఈ ఆవిష్కరణ ద్వారా సరైన సమయంలో రోగులకు సరైన చికిత్స అందించడం సులభతరం కానుంది.ప్రస్తుతం ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో యాంటీబయాటిక్ నిరోధకత (ఏఎంఆర్) ఒకటి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సైతం దీనిని ప్రపంచంలోని టాప్ 10 ఆరోగ్య ముప్పులలో ఒకటిగా పేర్కొంది. సాధారణంగా, ఒక ఇన్ఫెక్షన్‌కు ఏ యాంటీబయాటిక్ సరైనదో తెలుసుకోవడానికి చేసే యాంటీబయాటిక్ ససెప్టబిలిటీ టెస్టింగ్ (ఏఎస్‌టీ)కి 48 నుంచి 72 గంటల సమయం పడుతుంది. ఈ జాప్యం వల్ల వైద్యులు కొన్నిసార్లు విస్తృత శ్రేణి యాంటీబయాటిక్స్‌ను వాడాల్సి వస్తుంది. ఇది ఏఎంఆర్ సమస్యను మరింత పెంచుతోంది.దీనిని అధిగమించేందుకే ఐఐటీ మద్రాస్ బృందం ఒక పరికరాన్ని రూపొందించింది. 'ఎలక్ట్రోకెమికల్ ఇంపిడెన్స్ స్పెక్ట్రోస్కోపీ' అనే సాంకేతికత ఆధారంగా ఈ పరికరం పనిచేస్తుంది. ఖరీదైన లోహాలకు బదులుగా, స్క్రీన్-ప్రింటెడ్ కార్బన్ ఎలక్ట్రోడ్‌లతో కూడిన మైక్రోఫ్లూయిడిక్ చిప్‌పై ఇది పనిచేస్తుందని ఐఐటీ మద్రాస్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. పుష్పవనం తెలిపారు. ఈ విధానం వల్ల పరికరం తయారీ ఖర్చు గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రత్యేక నైపుణ్యం లేని సిబ్బంది కూడా దీనిని సులభంగా ఉపయోగించవచ్చని ఆయన వివరించారు.ఈ పరికరం వేగంగా ఫలితాలు ఇవ్వడంతో పాటు, తక్కువ ఖర్చుతో కూడుకున్నది కావడంతో చిన్న క్లినిక్‌లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో సైతం వినియోగించడానికి అనువుగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా ఐసీయూలో చికిత్స పొందుతున్న రోగులకు ఇది ఎంతో మేలు చేస్తుందని, సరైన సమయంలో సరైన యాంటీబయాటిక్స్‌ను సూచించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని వారు పేర్కొన్నారు. ఈ పరిశోధన ఫలితాలు ప్రతిష్ఠాత్మక 'నేచర్ సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.ప్రస్తుతం ఐఐటీఎం ఇన్‌స్టిట్యూట్ హాస్పిటల్‌తో కలిసి క్లినికల్ వాలిడేషన్ చేస్తున్నామని, ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత తమ స్టార్టప్ 'కాపాన్ అనలిటిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్'

## మహీంద్ర యూనివర్సిటీలో డ్రగ్స్ కలకలం

**మొదటిపేజీ తరువాయి –**
మహీంద్ర యూనివర్సిటీలో దాడులు నిర్వహించి విద్యార్థులు మహ్మద్ అషార్ జావీద్ ఖాన్, నేవీల్ టాంగ్ బ్రామ్‌తో పాటు జీడిమెట్లకి చెందిన అంబటి గణేశ్, శివకుమార్‌లను ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. నిందితుల ఫోన్లు పరిశీలించగా దాదాపు 50 మంది డ్రగ్స్ కొనుగోలుదారుల సమాచారం లభించిందని పోలీసులు చెప్పారు. యూనివర్సిటీ హాస్టల్ పరిసరాల్లో సేకరించిన సమాచారం మేరకు ఇద్దరు విద్యార్థులు డ్రగ్స్ అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఏటీఎం ద్వారా పేమెంట్ : ఇటీవల పోలీసులు ఓ డ్రగ్ రాకెట్‌ను పట్టుకున్నాడు. రాజేశ్ ఎంటర్ ప్రైజెస్ నుంచి మల్నాడు యజమాని సూర్యకు డ్రగ్స్ పార్సిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ డ్రగ్స్ కేసులో డెలివరీ బాయ్స్‌ను ఈగల్ టీమ్ విచారించింది. దినేశ్ పేరుతో మరో రెండు డ్రగ్ పార్శిళ్లను పోలీసులు గుర్తించారు. వర్సిటీలో ఉండే దినేశ్‌కు రెండుసార్లు పార్శిళ్లు వచ్చినట్లు గుర్తించగా, నైజీరియా వాసి నిక్‌కు భాస్కర్ అనే వ్యక్తి డబ్బులు పంపినట్లు గుర్తించారు. ఆ డబ్బును ఏటీఎం డిపాజిట్ మెషీన్ ద్వారా నిక్‌కు విద్యార్థులు పంపిస్తున్నారు. లావాదేవీలను పరిశీలించి వర్సిటీలో సుమారు 50 మంది డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించారు.

**మల్నాడు రెస్టారెంట్ అడ్డాగా దందా :**

ఇప్పటికే కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఇద్దరిని అరెస్టు చేయగా, ఏ4 హర్షతో పాటు మరొక నిందితుడిని ఈగల్ టీమ్ అరెస్టు చేసింది. ప్రధాన నిందితుడు సూర్యతో కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు పోలీసులు అతడిని గుర్తించారు. ఇటీవలే డ్రగ్స్ విక్రయిస్తూ మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్య పట్టుబడ్డాడు. నగరంలోని పలు పబ్బుల్లో డ్రగ్స్ పార్టీలను హర్ష, సూర్య నిర్వహిస్తూ వస్తున్నారు. మలుగులోని ఫాంహౌస్‌లోనూ తరచూ డ్రగ్స్ పార్టీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పుడు మరో నలుగురిని అరెస్టు చేశారు.డ్రగ్స్ కేసుల్లో పోలీసుల పుత్రులు! : కొంపల్లిలోని మల్నాడు డ్రగ్స్ కేసులో ఈగల్ టీమ్ దర్యాప్తు కొనసాగుతోంది. ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ వేణుగోపాల్ కుమారుడు రాహుల్ తేజ వ్యవహారంపై అధికారులు ఆరా తీస్తున్నారు. రాహుల్ తేజకి మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో అరెస్టు అయిన సూర్యతో సంబంధాలు ఉన్నాయనే అనుమానాలు ఉన్నాయి. నిజామాబాద్‌లో గతేడాది నమోదైన డ్రగ్స్ కేసులో కీలక సూత్రధారిగా ఉన్న రాహుల్ తేజ్ పరారీలో ఉన్నాడు. రాహుల్?, సూర్య, హర్ష కలిసి డ్రగ్స్ బిజినెస్ చేస్తున్నట్లు ఈగల్ టీమ్ గుర్తించింది. ఇప్పటికే అరెస్టయిన మోహన్ సైబరాబాద్ సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ

## ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలిపారు. అంతేకాక, ప్రమాదకర హోర్డింగ్‌లు, కూలిన చెట్లు వంటివి వెంటనే తొలగించాలని ఆదేశాలు ఇచ్చారు.మరోవైపు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో వర్షపాతం పెరుగుతుండటంతో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు కూడా జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్‌రెడ్డితో ఆయన ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే కాల్వలు, చెరువులకు గండ్లు పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జలవనరుల శాఖ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులతో కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. వర్షాల దృష్ట్యా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## అత్యాచారం కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు



**మొదటిపేజీ తరువాయి –** నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. దళిత మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 50 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. జిల్లాలోని తిప్పర్తికి చెందిన మహమ్మద్ ఖయ్యుంపై నమోదైన ఫోక్సో కేసు విచారణ పూర్తి కాగా, జడ్జి రోజా రమణి నిందితుడికి 51 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడన్న ఆరోపణలపై 2021లో తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో మహమ్మద్ ఖయ్యుంపై పోక్సో కేసు నమోదైంది. 2022 నుంచి జిల్లా కోర్టులో వాదనలు కొనసాగాయి. అత్యాచార కేసులో 20 ఏళ్లు, పోక్సో కేసులో 20 ఏళ్లు, ఎస్సీ, ఎస్టీ కేసులో పదేళ్లు, సెక్షన్ 506 కేసులో మరో ఏడాది శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించారు. బాలికలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు కఠిన శిక్షలు అవసరమని, ఈ తీర్పు సమాజానికి హెచ్చరికగా నిలవాలని జడ్జి రోజా రమణి ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

## పోలీస్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ కీలక ఆదేశాలు

**మొదటిపేజీ తరువాయి –** తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి రేవంత్ విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడలా వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని శుభవార్త చెప్పారు.

## ఈ నెల 30 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు!

**మొదటిపేజీ తరువాయి –** ఉపసభాపతి ఎంపిక, కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌పై చర్చ :** కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై వేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను త్వరలో తెలంగాణ శాసన సభలో ప్రవేశపెడతామని ఆగస్టు 4న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆరోజు కేబినెట్ భేటి అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికపై అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకుంటామని, అసెంబ్లీలో చర్చించిన తరువాతే రిపోర్టుపై తుది నిర్ణయం ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.శాసన సభలో చర్చ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలని నిర్ణయిస్తామన్న సీఎం జస్టిస్ ఘోష్ కమిషన్ సూచనల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. అసెంబ్లీలో చర్చల సారాంశం ప్రకారం భవిష్యత్ కార్యాచరణ ఉంటుందన్న ఆయన జస్టిస్ ఘోష్? కమిషన్? నివేదికలోని సలహాలు, సూచనలను ప్రభుత్వం కచ్చితంగా పాటిస్తుందని కుండబద్దలు కొట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను శాసన సభలో పెట్టి చర్చించిన తరువాత చర్యలు మొదలుపెడతారా లేదంటే చర్యలు ప్రారంభించి దానికి సంబంధించి అసెంబ్లీలో చర్చిస్తారా అని ఆగస్టు 22న హైకోర్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు దాఖలు చేసిన పిటిషన్‌లపై విచారణలో ఇదే కీలకమని, దీనిపై ఈ స్పష్టత లేకుండా తామేమీ చెప్ప జాలమని స్పష్టం చేసింది.

**యూరియా కొరతపై చర్చ :** రాష్ట్రంలో రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై అధికార, ప్రతిపక్ష నాయకులు వాదోపవాదనలో చేసుకుంటున్నారు. యూరియా కోసం రైతులు పడే కష్టాల గురించి అసెంబ్లీలో చర్చించే అవకాశం ఉంది. ఇటీవల కురిసిన జోరు వర్షాలకు సాగుపనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అంతకుముందే నాటేసుకున్న రైతులు ఎరువు కోసం దుకాణాల వద్ద ఎదురుచూస్తున్నారు. అరకొరగా వస్తున్న యూరియా పూర్తిస్థాయిలో అందడం లేదని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

**వర్షాలపై చర్చ :**

రాష్ట్రంలో కురిసిన, కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతులు సైతం నష్టాల పాలయ్యారు. వర్షాకాలంలో ప్రభుత్వం చేపట్టాల్సిన సహాయక చర్యలపై చర్చించే అవకాశం ఉంది.

**మాగంటి గోపీనాథ్‌కు సంతాపం :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ జూన్ 8న మృతి చెందారు.గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన, ఆ రోజు ఉదయం 5.45 గంటలకు తుది శ్వాస విడిచారు. ఈ మేరకు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**అక్షర విజేత పటాన్చెరువు :** వినాయక చవితి పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువులో చేపడుతున్న నిమజ్జన ఏర్పాట్లను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు, గజ ఈతగాళ్లు, క్రేన్లు ఏర్పాటు చేయడంతో పాటు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసే విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేస్తే జల కాలుష్యం ఏర్పడే ప్రమాదం ఉండటంతో.. గత కొన్ని సంవత్సరాలుగా సాకి చెరువు కట్టపై తాత్కాలికంగా గుంతలు తీసి నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసి భక్తులు ఇందుకు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఏఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

### లబ్ధిదారులకు ప్రోసిడింగ్స్ అందజేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ లోని 6 వ వార్డు వెంకటాపూర్ తండాకు సంబందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రోసోడింగ్స్ కాపీలను తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ముఖ్య అతిథులు వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ ఎన్. కిషన్ నాయక్ హాజరై లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనంత్ రెడ్డి, పరశు రాం నాయక్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, నరేందర్ నాయక్, రమేష్ నాయక్, సందీప్, కిషోర్, సలీం, వినోద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే ఏ ఉద్యోగమైన సాధించవచ్చు!

### బాల్యవివాహాలు నిర్మూలించాలి!

### నిర్మల్ జిల్లా సివిల్ న్యాయమూర్తి రాధిక....



**అక్షరవిజేత మామడ:** కష్టపడి చదువుకుంటే ఏ ఉద్యోగమైనా సాధించవచ్చని జిల్లా న్యాయమూర్తి రాధిక అన్నారు. మంగళవారం మండలంలోని పొన్కల్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గ్రామంలో బాల్య వివాహాలు చేయవద్దని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ పనినైనా ఇష్టంగా చేస్తే ప్రతి ఒక్కరి స్థాయి పెరుగుతుందన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, జడ్జి నైతానని కలలో కూడా ఊహించలేదని కష్టపడి చదువుకునే తపన నాలో ఉంది కాబట్టి ఈ స్థాయికి వచ్చానని ఆమె పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిస కావద్దని ప్రతి విషయంలో ప్రణాళిక తయారు చేసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. మన జిల్లాలోని మహిళలు ఉన్నత అధికారులు గా ఉన్నారని వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు చక్కగా చదువుకొని జిల్లాకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, ఆడపిల్ల భారం కాదని అదృష్టమని భావించి పొన్కల్ గ్రామ ముఖచిత్రాన్ని మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరవింద్ కుమార్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, వైద్య అధికారి స్వాతి, సిడిపిఓ నాగలక్ష్మి , రిటైర్డ్ ఉద్యోగులు ఎంసీ లింగన్న, హనుమంత్ రెడ్డి, గంగారెడ్డి, వీడీసీ, విఈడీసి చైర్మన్లు ఉమేష్ రెడ్డి, సుదర్శన్,గంగారెడ్డి సుధాకర్ రెడ్డి, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, వీడీసీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షరవికాసం మార్గదర్శిని కార్యక్రమం విజయవంతం





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆరుట్ల గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో జరిగిన ఉల్లాస్ అక్షరవికాసం మార్గదర్శిని కార్యక్రమం మంగళవారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో విజయవంతం అయింది. (ఉల్లాస్ వయోజన విద్య యొక్క లక్ష్యాలు) పాఠశాల విద్యావకాశం పొందని 15 సంవత్సరాలు ఆపై బడిన నిరక్షారస్యులను అక్షరాస్యులుగా చేయడం ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం గిరిధర్, పిఎస్ హెచ్ఎం మోహన్, ఆర్.పి శ్రీకాంత్, సిఆర్పి గిరీష్, పెరెంట్స్ కమిటీ సభ్యులు కంబాలపల్లి భాస్కర్, డిఆర్పి యాదయ్, శివ సార్, విఓఏ జ్యోతి, జహీర్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## గత సంవత్సరం లడ్డు వేలం పాట డబ్బులు చెల్లించిన వంగూరి నరేష్ యాదవ్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ పల్లి శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో వినాయక చవితి పండుగ సందర్భంగా విఘ్నేశ్వర పూజ, నవరాత్రులు గత సంవత్సరం వేలం పాటలో సవాలుగాను పాడిన డబ్బులు 50,116/- రూపాయలు (యాభై వేల ఒక్కవంద పదారు) గా వంగూరి నరేష్ యాదవ్ తన చేతులమీదుగా సోమవారం రాత్రి వినాయక కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ వంగూరి బాల మల్లేష్, వైస్ చైర్మన్ వరికుప్పల శ్రీను, జనరల్ సెక్రటరీ చిలుకూరి జంగారెడ్డి, పాక్స్ డైరెక్టర్, మాజీ ఆలయ చైర్మన్ గుర్రం సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ ఆర శ్రీనివాస్, వంగూరి శివ యాదవ్, ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులనే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడదాం



### వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్







**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత అని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ అన్నారు. మంగళవారం వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన గణపతి మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంజుల రమేష్ మాట్లాడుతూ.. పూర్వం మన పెద్దలు మట్టితో తయారు చేసిన గణపతి విగ్రహాలనే పూజించేవారని గుర్తు చేశారు. ప్రస్తుత కాలంలో కెమికల్స్ తో తయారు చేసిన రంగు విగ్రహాలను నిమజ్జనం చేయడం కారణంగా జల కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. కావున వికారాబాద్ పట్టణ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలని పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్తా, కార్యదర్శి యాష్కి సునీల్, వైస్ ప్రెసిడెంట్ రఘునందన్, కోశాధికారి దోమ శ్రీకాంత్, అదనపు కార్యదర్శి మ్యాడమ్ వేణుగోపాల్, మహిళా సంఘం అధ్యక్షురాలు మ్యాడమ్ లక్ష్మి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, పెంద్యాల రవికుమార్, చింతలూరు శ్రీనివాస్, సతీష్, విక్రమ్, బాదం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి వందనపురి కాలనీలోని సాయి రాజ హోమ్స్ లో కాట శ్రీనివాస్ గౌడ్ సుధారాణి మరియు తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి లు తమ సొంత నిధులతో నూతన వినాయక మండపం ఏర్పాటు...







**అక్షర విజేత పటాన్చెరు :** పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి బీరంగూడ వందనపురి కాలనీలోని సాయి రాజా హోమ్స్ లో పటాన్చెరువు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సుధారాణి మరియు అమీన్పూర్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి లు తమ సొంత నిధులతో నూతన వినాయక మండపాన్ని ఏర్పాటు చేశారు, ఈ మండపాన్ని కాటా శ్రీనివాస్ గౌడ్ సుధారాణి మరియు లావణ్య శశిధర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.. సందర్భంగా కాలనీవాసులు కాటా శ్రీనివాస్ గౌడ్ సుధారాణి మరియు లావణ్య శశిధర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, అమీన్పూర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, అమీన్పూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రమేష్ యాదవ్, ఆలయ కమిటీ మెంబర్ పెద్ద మల్లేష్ యాదవ్, లక్ష్మీ కాంతారావు, వెల్దుర్తి మల్లేష్ యాదవ్, ఎస్ ఎల్ ఎన్ హోమ్స్ కాలనీ అధ్యక్షులు ఐరెడ్డి రామచంద్రారెడ్డి, రవీందర్ ముదిరాజ్, సలీం, బిక్షపతి ఈశ్వర్ రెడ్డి, సుదర్శన్ , చుక్కారెడ్డి, శ్రీధర్, అప్పారావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మల్లారావు, మోహన్, ఇక్రిసాట్ కాలనీ బెంజ్, బిల్లీ శ్రీనివాస్ యాదవ్, సృజనలక్ష్మి నగర్ కాలనీ ప్రవీణ్ సాయి రాజా హోమ్స్ కాలనీ అధ్యక్షుడు మల్లేష్ , హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పెద్ద ఎత్తున కాలనీవాసులు, KSG యువసేన సభ్యులు, వివిధ కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు , పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## నిజామాబాద్ కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ




పాల్గొన్న బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,

### కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో మంగళవారం బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ద్వారా కొనసాగుతున్న హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం ప్రశంసనీయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలోనూ ప్రభుత్వపరంగా మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ప్రభు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 50 ఎకరాల భూమికి ముందు తరాలకు కేటాయించాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి

**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం మైలారం గుట్టపైఎడ్యుకేషన్ ,ఇండస్ట్రియల్ హబ్ కు 204/1, 205/1 సర్వే నెంబర్ల లో మొత్తం భూమి 187 ఎకరాలు ఉందని దాన్ని మొత్తం కేటాయిస్తున్నట్లు ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకటించారు. చెప్పారు .మేము అభివృద్ధిని స్వాగతిస్తాం. కానీ ఇంకా మొత్తం ఉన్న భూమి ఎంత ?పూర్తి వివరాలు ప్రజలకు తెలియజేయవలసి ఉంది ఎందుకంటే ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు కుంటలు ,చెరువులు తెగిపోతే మొరంచే పల్లెకు, ధర్మరావుపేటకు, గణపురం కట్టకు ,గణపురం బతుకమ్మ స్థలానికి .ప్రతి చోటుకు వందల లారీల మట్టి తరలించారు. ఇది ఎమ్మెల్యేకు ప్రజలందరికీ తెలుసు కానీ ఈరోజు ప్రభుత్వ భూమి లేకుండా అభివృద్ధి ముసుగులో భూమి అన్యక్రాంతం చేస్తే ముందు తరాల వారికి మట్టి కూడా దొరకదు. ఇల్లు కట్టుకుంటే ఇటుక ,సిమెంటు కొన్నట్టుగా మట్టి కూడా కొనవలసి వస్తుంది.గండ్ర వెంకటరమణ రెడ్డి తీసుకున్న ఆయిల్ మిల్లు పర్మిషన్ రద్దుచేసి నేడు జి ఎస్ ఆర్ అధికారంలోకి రాగానే ఈ భూమిని కాపాడి మైలారం ప్రజలకు, విలేకర్లకు ఇంటిస్థలాలు, కుల సంఘాలా గుల్లకి , నిరుపేదలకి ఇంటి స్థలాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక మాట మారుస్తున్నారు.మొత్తం గుట్ట చుట్టూ బాటలు తీసి మైలారం ,గాంధీనగర్ ప్రజల నోట్లో మట్టి కొట్టారు ప్రభుత్వ స్థలం అంటే ప్రజలందరిది .ఏకపక్ష నిర్ణయాలు మంచివి కావు .50 ఎకరాల భూమిని తరతరాలకు శాశ్వతంగాకేటాయించాలి .భారత రాజ్యాంగాన్ని కాపాడుతామని మీరు యాత్ర చేయడం జరిగింది .మీరు చేసిన యాత్ర నిజమే అయితే భారత రాజ్యాంగ స్తంభ చిహ్నం కట్టుకోవడానికి ఒక ఎకరం స్థలాన్ని కేటాయించండి. భూమి దుర్వినియోగం కాకుండా కాపాడుతామని చెప్పడం ఈ భూమిని శాశ్వతంగా మనకు దూరం చేయడమే అని ప్రజలు గమనించాలి. విలేకర్లకు ఇంటిస్తాలాలు, కుల సంఘాలకు గుడి స్థలాలు, పేదవారికి ఇంటి స్థలాలు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ ఇష్టం వచ్చినట్లు చేస్తే ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకోలు చేసి ఈ భూమిని కాపాడుకుంటామని ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శికండె రవి అన్నారు.



## బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎరువుల కష్టాలు రాలే..



### కాంగ్రెస్ బిజెపి దొంగాట.

### రైతాంగ నడ్డి విరుస్తున్న బిజెపి కాంగ్రెస్.

### దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం.

### గట్టు యాదవ్ జిల్లా అధ్యక్షులు.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రైతన్న ల కి సకాలంలో ఎరువు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంగా దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం విన్నోతన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలియజేశారు ఈ సందర్భంగా వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిల దొంగాటలో రాష్ట్ర రైతాంగం నడ్డి విడుస్తున్నారు సకాలంలో ఎరువులు ఇవ్వక ఇచ్చామని ఒకడు ఇవ్వలేదని ఒకడు డ్రామా లులాడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముకుంటున్నారు దీనిపై నిరసన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిరసనలు చేస్తే పోలీసులు అరెస్టులు చేస్తున్నారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది అధికారులు పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా మారారు న్యాయం అడుగుతే అరెస్టులు అందుకే వినేవారు లేరు కనుక దున్నపోతు ద్వారా ప్రభుత్వానికి ఎరువులు ఇవ్వమని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో జిల్లా అధికార శ్రీధర్ మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి కంచరవి ,స్టార్ రహీం, దేగ మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, ఆరిఫ్, గాడిదల మోహన్, బాల్ రాజ్ , నందిమల్ల సుబ్బు,అలీమ్ అనుపటి రాము,సంతోష్, ముని కుమార్, జెర్రీ , సాదిక్, వాటర్ మహబూబ్, ఖాదర్ , లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, తోట శ్రీను, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు కార్యక్రమంలో పరంజ్యోతి, మాజీ కౌన్సిలర్స్ నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్ ప్రేమ్ నాథ్ రెడ్డి కంచరవి ,స్టార్ రహీం, దేగ మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, ఆరిఫ్, గాడిదల మోహన్, బాల్ రాజ్ , నందిమల్ల సుబ్బు,అలీమ్ అనుపటి రాము,సంతోష్, ముని కుమార్, జెర్రీ , సాదిక్, వాటర్ మహబూబ్, ఖాదర్ , లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, తోట శ్రీను, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారక కార్యక్రమం



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం..

**అక్షరవిజేత,మధిర :** మధిర రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో నూతనంగా ఏర్పాటు అయిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారం విజయవంతమైనది. నూతన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీ నాయకులు విద్యా సంస్థల అధినేతలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ జర్నలిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని వారి సమస్యల పట్ల కూడా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై అనేక వార్తలు అందిస్తూ ఉన్న జర్నలిస్టులకు వారి సమస్యలను తప్పకుండా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టుల సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా మధిర కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ కమిటీకి ఎల్లప్పుడు అండగా ఉంటామని మారిన సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు మరింత విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా సిపిఐ,సిపిఎం నాయకులు బెజవాడ రవిబాబు, రామ నరసయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు ఎప్పుడు పీడిత జాతి సమస్యలపై అణగారిన వర్గాల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా ఉండాలని ఆ దిశగా మీ వార్తలు అందించాలని సూచించారు మీ సమస్యల పట్ల మీకు అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు జిల్లా నాయకులు మొండితోక జయాకర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రజల పక్షాన జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు లంకా కొండయ్య కొన్ని గీతాలు జర్నలిస్టుపై పాటల పాడి ఆలోచింపజేశారు.జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయండి.ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి జివి, అరుణ్ మధిర నియోజకవర్గం లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవి కార్యదర్శి అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి మధిరలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంతవరకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని జర్నలిస్టుల ప్రధాన సమస్య అయినా ఇండ్లు ఇళ్లస్థలాలు ఇవ్వలేదని అదేవిధంగా ప్రెస్ క్లబ్ కు కార్యాలయం ఏర్పాటుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. నూతన ప్రెస్ క్లబ్ ను ఘనంగా సన్మానించిన వివిధ రాజకీయ పార్టీ నాయకులుమధిర నియోజకవర్గ కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ ను మధిర పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు పెద్దలు స్వచ్ఛంద సంస్థ, విద్యాసంస్థలు, న్యాయవాదులు, నాయకులు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, పెద్దలు పుతుంభాక శ్రీకృష్ణ ప్రసాద్, సిపిఎం నాయకులు పడకండి మురళి మంద సైదులు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుకనుమూరివెంకటేశ్వరరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొండితోక సుధాకర్, పాటిబండ్ల సత్యంబాబు,బిజెపి నాయకులు కృష్ణారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అంజన బాబు, టిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు రంగశెట్టి కోటేశ్వరరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి హెచ్.పీ గ్యాస్ అధినేత దోసపాటి కల్యాణి, టిడిపి నాయకులు చేకూరు శేఖర్ బాబు, రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు సామాజిక సేవకులు లంకా కొండయ్య, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు తమ్మారపు బ్రహ్మం కోశాధికారులు కాకరపర్తి శ్రీనివాసరావు ఎడవల్లి శ్రీధర్, ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్ వంగూరి గోపి, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయక కార్యదర్శ సుధీర్, వాకధాని వాసు,మహంకాళి వెంకట శ్రీనివాసరావు, చారు గుండ్ల నరసింహమూర్తి, బాణాల రామకృష్ణ, గంగాధరి రామ్. మరియు ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 30న రాష్ట్రీయ ముస్లిం మోర్చ 3వ రాష్ట్ర మహాసభ

## రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్రీయ ముస్లిం మోర్చా మూడవ రాష్ట్ర మహాసభ ఈ నెల 30న స్టానిక స్టార్ బ్లాంకెట్ హాల్ లో జరుగనుందని మహాసభ కన్వీనర్ జనాబ్ ముఫ్తీ అస్రార్ నోమానీ సాహెబ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జమాతె రహమాన్ దరున్ జెలుమ్ ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రీయ ముస్లిం మోర్చా, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ అండ్ మైనారిటీ కమ్యూనిటీస్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, భారత్ ముక్తి మోర్చా సహకారంతో ఈ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభకు దేశవ్యాప్తంగా ఉన్న మత, సామాజిక, రాజకీయ రంగాల ప్రముఖులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. జాతీయ స్థాయి అతిధులుగా జాతీయ అధ్యక్షుడు వామన్ మేష్ రామ్, రాష్ట్రీయ ముస్లిం మోర్చా జాతీయ అధ్యక్షుడు మక్సూద్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మతపెద్దలతో పాటు మౌలానా షా జమాల్ ఉర్ రహ్మాన్, మౌలానా నౌషాద్ అఖర్, డా. మౌలానా అహ్మద్ నూర్ ఐని, ముఫ్తీ సయ్యద్ సిద్దిక్ మొహియుద్దీన్, అబ్బుల్ ఖాదిర్, మౌలానా అబ్దుల్ ఖాది, మౌలానా ముజాఫ్ఫర్ అత్తర్, ముఫ్తే ఇమ్రాన్, మౌలానా ఫారూక్ రషాది, మౌలానా అబ్దుల్ నాఫే ఇస్మాయిల్, జనాబ్ ముస్తఫా, జహీర్ హుస్సైనీ తదితరులు ప్రసంగించనున్నారని ఆయన వివరించారు. అలాగే లాంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు దాస్ రామ్ నాయక్, బామ్సెఫ్ తెలంగాణ అధ్యక్షుడు నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దార్థ్ గౌతమ్, సిపిఐ(ఎంఎల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్లా హసేన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టి పెల్లి సైదులు, గిరిజన సంఘం నాయకులు మాలోతు బాలు నాయక్ తదితరులు పాల్గొననున్నారని తెలిపారు. ఈ మహాసభ సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు. సభ అనంతరం హాజరైన ప్రతినిధులందరికీ భోజన వసతి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.



# గత 25 సంవత్సరాలుగా వినాయకుని విగ్రహాల తయారీలో పెంద్ర వెంకన్న

## అతి తక్కువ ధరలకే ప్రజలకు వినాయక విగ్రహాల విక్రయాలు

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి గుడి ప్రక్కనగల షెడ్డులో మా యొక్క సిబ్బందితో కలిసి వినాయక విగ్రహాలను తయారీ చేసే రంగురంగుల విగ్రహాలను అందంగా తయారు చేసి ప్రజలకు అతి తక్కువ ధరలకు గత 25 సంవత్సరాల నుండి అందిస్తున్నామని వినాయక విగ్రహాల తయారీ నిర్వాహకుడు పెంద్ర వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాన్నగారు కానుండి మొదలుకొని మా మా సోదరులు మా కుటుంబమంతా వినాయక విగ్రహాల తయారీ మీదనే ఆధారపడతామని పది నెలలు కష్టపడి విగ్రహాలు తయారుచేసి వినాయక నవరాత్రుల ముందు విగ్రహాల అమ్ముతామని వినాయకుడి విగ్రహాలే కాకుండా దుర్గామాత అమ్మవారి విగ్రహాలను సైతం సరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులో ఉంచి అమ్ముతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు పొందుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మేము తయారు చేసిన అన్ని విగ్రహాలు అమ్ముడు పోయినాయి అని తెలియజేశారు.





# పర్యావరణ హిత వినాయకోత్సవం కొరకు మట్టి విగ్రహాలను వినియోగించాలి



## అదనపు కలెక్టర్, ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు

## మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి

## ఆర్డీవో వేణుమాధవ్ రావు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని అదనపు కలెక్టర్, మరియు మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు పిలుపునిచ్చారు. బుధవారం జరగబోయే వినాయక చవితి సందర్భంగా మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ హన్మంతరెడ్డి,ఆర్డీవో వేణుమాధవ్ రావు ,జిల్లా ఎస్ సి కార్పొరేషన్ ఇడి శ్రీనివాస్ నాయక్ తో కలిసి పలువురికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాలను వదిలి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు. పీవోపీ విగ్రహాలు నదులు, చెరువులు, వాగులు, వంకలలో నిమజ్జనం చేయడం వలన జల కాలుష్యం తీవ్ర స్థాయిలో పెరిగి నీటిలో జీవించే చేపలు, ఇతర జంతువులకు ప్రమాదకరమని వివరించారు. ఇక మట్టి విగ్రహాలు సహజసిద్ధంగానే కరిగిపోవడం వలన పర్యావరణానికి మేలు చేస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా భావించి మట్టి వినాయకులను కొనుగోలు చేసి, వాటిని పూజించి, అనంతరం ఇంటి ఆవరణలో లేదా కుండీలలో నీటిలో వేసి నిమజ్జనం చేయాలి అన్నారు . మున్సిపాలిటీ తరపున ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేయడం ప్రజలకు శుభపరిణామమని, దీనిని అందరూ




ఉపయోగించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. భవిష్యత్తు తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించాలంటే ఇలాంటి చిన్నచిన్న చర్యలు ఎంతో అవసరమని పర్స రాంబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఇఇ కిరణ్ కుమార్ ,డీఇ సత్యారావు ,సానిటరీ ఇన్స్పెక్టర్ సరాగండ్ల శ్రీనివాస్ ,ఆర్వో కళ్యాణి ,టిపిఒ సోమయ్య ఎస్సై ఏడుకొండలు ఏఎస్ఐ నరేందర్ మున్సిపల్ ,మెప్మా టిహెచ్ఎంసి శ్వేత అనపర్తిరాణి సిబ్బంది పాటు వార్డు అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ ఆఫీస్ తరలింపును వ్యతిరేకిస్తూ మంచిరెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతి



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ ప్రజలకు 01-జూన్ -1969 నుండి అందుబాటులో ఉన్న "సబ్ రిజిస్టర్ ఆఫీస్"ను మహేశ్వరం నియోజకవర్గంలోని మంఖాల్ కు తరలించే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు అసౌకర్యం కలిగిస్తుందని, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ప్రజల వద్దకే పాలన తీసుకొస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో నిర్మాణం మొదలుపెట్టిన భవనాన్ని పూర్తి చేయకుండా ఉన్న కార్యాలయాలను నియోజకవర్గం నుండి తరలిస్తే నియోజకవర్గ అభివృద్ధి ఆగిపోవడమే కాకుండా ఉపాధి అవకాశాలు కోల్పోతామని కలెక్టర్ కి సవివరంగా తెలిపి ఈ నిర్ణయాన్ని తక్షణమే ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన నాయకులు జెర్కొని రాజు, ఇతర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# బీసీలపై బిజెపి కపట ప్రేమ

## 42% బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.

## ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎత్తం మహేష్



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలనుకున్న 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిన బీసీలపై బీజేపీ కపట ప్రేమ కేంద్ర బీజేపీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును అడ్డుకుంటుందని తక్షణమే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి చట్టరూపందాల్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు. ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని అడ్డుకుంటుందని మండిపడ్డారు. మరి బిజెపి పరిపాలిస్తున్న గుజరాత్ రాష్ట్రంలో ముస్లింలను బీసీ లో చేర్చి రిజర్వేషన్లు అమలు చేస్తుందని. అదేవిధంగా ఈ రాష్ట్రంలో అమలు చేస్తే తప్పేంటి అని వారు ప్రశ్నించారు. దేశంలో బీసీలు వెనకబడ్డారని అన్ని రాజకీయ పార్టీలు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని. అనగారిన వర్గాలైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎత్తం విష్ణు. నాయకులు చంద్రశేఖర్ రాజేష్.అమూల్య రాము. అశోక్. తదితరులు పాల్గొన్నారు..

# సిఐటియు లో చేరిన అంగన్వాడీలు

## అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**అక్షరవిజేత,పరకాల :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు లో 70 మంది నాగారం, ఊరుకొండ సెక్టార్లకు సంబంధించిన టీచర్లు, హెల్పర్స్ మంగళ వారం సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ సమక్షంలో చేరారు. మంగళవారం పరకాల లోని అమరధామము లో అంగన్వాడీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీలను కేంద్ర ప్రభుత్వం 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఐసిడిఎస్ కు కేంద్ర ప్రభుత్వం క్రమంగా నిధులను తగ్గించి ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని ఆయన విమర్శించారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీవిద్య ను ఐసిడిఎస్ సెంటర్ల ద్వారానే నిర్వహించాలని కోరారు. అంగన్వాడీల చేత అదనపు పనులు చేయించరాదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి యూనియన్ నాయకులు కాసం లీలావతి,దుర్గం రజిత, ఎస్ కోమల, బి భాగ్యలక్ష్మి, కే కోమల, జి సుజాత, జి విజయ, కే కొమురమ్మ, జి నిర్మల తో పాటు టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు...

# నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించిన ఏవో రాజశేఖర్ గౌడ్




**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయి పేట మండల కేంద్రంలో నానో యూరియా వాడకంపై అవగాహన కల్పించారు. నానో యూరియా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేయబడినటువంటి ప్రత్యేక రకమైన ద్రవరూపమైన ఎరువు అన్నారు దీనివల్ల మొక్కల రంధ్రాల ద్వారా పోషకాలు నేరుగా మొక్కలోకి వెళ్లడం ద్వారా పంటలు దిగుబడిపై గణనీయమైన సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో రైతులు మోతాదుకు మించి ముఖ్యంగా రసాయన ఎరువులు అయినటువంటి యూరియాను మోతాదుకు మించి వాడడం ద్వారా నేల కాలుష్యంతో పాటుగా రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్నాయని, అదే విధంగా సాంప్రదాయ పద్ధతిలో గుళికల రూపంలో వేసినటువంటి ఎరువుల్లో కేవలం 30 నుంచి 40 శాతం మాత్రమే పంట తీసుకోవడం జరుగుతుందని అన్నారు మిగతా ఎరువులు వృధాగా పోయే అవకాశం ఉంటుంది ఈ నానో టెక్నాలజీ ద్వారా తయారు చేసిన నానో యూరియా విధానంలో పత్ర రంధ్రాల ద్వారా నత్రజని ఎరువులు మొక్కలకు 70 నుంచి 80 శాతం సంగ్రహించడం ద్వారా చెరువుల వినియోగ సామర్థ్యం పెరిగి రైతుకు పంట దిగుబడిలో మంచి ప్రభావం చూపుతోందన్నారు ముఖ్యంగా రైతుకు అతి తక్కువ ఖర్చుతో ఈ ద్రవరూప ఎరువులు వాడడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై వ్యవసాయ శాఖ ద్వారా క్షేత్రస్థాయిలో విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడం.జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాజశేఖర్ గౌడ్ , ఏఈఓ రజిత మరియు రైతులు బాలయ్య,దర్శనం, రమేష్, నాగులు అంజయ్య, మల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శించినజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి







**అక్షర విజేత పెబ్బేరు :** పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించినడాక్టర్ అల్లే శ్రీనివాసులు పి .హెచ్. సి.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అటెండెన్స్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, మెడిసిన్ రిజిస్టర్ మరియు ఓపి రిజిస్టర్ను తనిఖీ చేసినారు,అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పాత భవనములను శిథిలావస్థలో ఉన్నందునా, వెంటనే కొత్తగా నిర్మాణం చేపడుతున్న భవనము తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు చెప్పినారు,పది రోజుల్లో పూర్తిచేసి మాకు హ్యాండ్ ఓవర్ చెయ్యాలి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు సార్ అన్నారు అలాగే గ్రామంలో మరియు పట్టణంలో డెంగ్యూ,చికున్ గున్యా, సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన పరచాలని వైద్య సిబ్బందికి తెలియజేసినారు ఇట్టి కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ చంద్ర శేఖర్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్,డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్,స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ కృష్ణ,విజయలక్ష్మి, ఫార్మా ఆఫీసర్ కుమారి ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి లతో కలిసి అధికారులకు, ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా లో 12000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి గణపతి విగ్రహాలను చెరువుల మట్టి తో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం పోస్టర్ ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్క కాటు బాధితులను పరామర్శించిన ఆవుల రాజిరెడ్డి







**అక్షర విజేత మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట గ్రామంలో పిచ్చికుక్క 16 మందిని కరచిన సంఘటన గ్రామస్థుల్లో భయాందోళనలు కలిగించింది. బాధితులను మెరుగైన చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెదక్ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి బాధితులను పరామర్శించి, వారికి సమయానికి మెరుగైన వైద్యసేవలు అందించాలంటూ వైద్యులను కోరారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించండి





**అక్షర విజేత, తాండూరు :** సీజనల్ వ్యాధుల పై జాగ్రత్తలు పాటించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ కౌన్సిలర్ వసంత మరియు డాక్టర్ రాధా పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 16వ వార్డును పూడూరు కాలనీలో వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ,మెడికల్ ఆఫీసర్ గిరిధర్ పిలుపుతో పూడూరు కాలనీలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల పై పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ వసంత మరియు డాక్టర్ రాధా మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో అందరూ దోమల నియంత్రణ పై శ్రద్ధ చూపాలని అన్నారు. ఇండ్లలోని గోళాలు, నీటి తొట్లో, వాటర్ బాటిల్లలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని మన ఆరోగ్యం పట్ల మనం జాగ్రత్త పాటిస్తే ఆరోగ్యకరంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు జయలక్ష్మి వైదేవి ఆశా వర్కర్లు అరుణ యాదమ్మ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ కాలనీ పరిశీలించిన అధికారులు



**అక్షర విజేత, ఏర్గట్ల :** మండల కేంద్రం ఏర్గట్లలోని ఇందిరమ్మ కాలనీను ఎంపీవో శివచరణ్ స్థానిక పంచాయతీ కార్యదర్శి జాకిర్ తో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ వాసులు ఎంపీవోతో మాట్లాడుతూ మురికి కాల్వలు లేకపోడంతో కాలనీలో ఇబ్బందిగా ఉందని, వెంటనే మురికి శుభ్రం చేయించి డ్రైనేజీ లు ఏర్పాటు చేయాలని అన్నారు. దీనితో పాటు ఇందిరమ్మ కాలనిలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు ఎంపీవో తో అన్నారు. కాలనీ లో శుభ్రత చర్యలు చెపడ్తామని ఎంపీవో అన్నారు.

# మట్టి గణపతులను వాడండి పర్యావరణాన్ని కాపాడండి

## హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** వినాయక చవితి సందర్భంగా హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ ఇబ్రహీంపట్నం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని తమ బ్యాంకు ఖాతాదారులకు మంగళవారం ఉచితంగా మట్టి గణపతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఎఫ్.సి బ్రాంచ్ మేనేజర్ ప్రకాష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ భూమగళ్ల, కాసోజు రాజేష్, కళ్యాణ్, చక్రవర్తి, సుంకరి రవి కుమార్ బొడ్డు రాజేష్ తదితరు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించాలని బీఆర్ఎస్ నాయకుల నిరసన

## రైతుకు యురియా తక్షణమే అందించాలి

## ధర్నాలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్

## మళ్లీ చెప్పులు లైన్లో పెట్టే దౌర్భాగ్యం వచ్చింది



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ మండల కేంద్రం అతిధి గృహం ముందు మంగళవారం టిఆర్ఎస్ పార్టీ మహబూబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో రైతు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని మాట్లాడుతూ రైతుకు యురియా తక్షణమే అందించాలని, 60 ఏండ్ల సమైక్య పాలనలో ఆత్మవిశ్వాసం కోల్పోయి వలస బాట పట్టిన రైతుల్లో కేసీఆర్ పాలనలో సాగు అనుకూల విధానాలతో కెసిఆర్ గుండె ధైర్యం నింపారని గుర్తుచేశారు. భూమిని నమ్ముకొని తిరిగొచ్చిన రైతులకు రైతుబంధు పేరిట పెట్టుబడి సాయం అందించి, ఏ కారణం చేతనైనా రైతులు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందించి భరోసా నింపారని పేర్కొన్నారు.రేవంత్ సర్కారు అలసత్వంతో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మాయమైన చెప్పుల లైన్లు మళ్లీ యూరియా కోసం దర్శనమిస్తుండటం హస్తం పార్టీ అస్తవ్యస్త విధానాలకు అద్ధం పడుతున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా కండ్లు తెరిచి రైతులకు అవసరం మేరకు యూరియా, ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతు సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యువ నేత రవిచంద్ర, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు, మాజీ జెడ్పిటిసి శారద రవీందర్, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, మరిపెడ మండలం మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రెడ్య నాయక్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసీలు ,మాజీ వార్డ్ మెంబర్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన అబ్యాసన మేళాతో బోధన సులభతరం









## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** బోధనాభ్యసన మేళా ద్వారా ప్రాథమిక స్థాయి లో బోధించడం సులభతరం అవుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. మంగళవారం చివ్వెంల మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బోధనాభ్యసన ప్రదర్శన ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఇలాంటి ప్రదర్శన ఏర్పాట్లు చేయడం చాలా సంతోషమని అన్నారు. 37 పాఠశాలల ఉపాధ్యాయులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి ప్రతి స్టాల్ లో ప్రదర్శించిన బోధన పరికరాల ను గురించి కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకుకొని సంబంధించిన ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశంసించారు. తదుపరి మండల విద్యాధికారి కళారాణి మాట్లాడుతూ చివ్వెంల మండల స్థాయి నందు 1 నుండి 5 వ తరగతి వరుకు ప్రాథమిక స్థాయి బోధన అభ్యసన ప్రదర్శన నందు 37 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారని, వీరిలో 4 సబ్జెక్టుల నుండి 10 ఉపకరణాలను ఎంపిక చేసి, జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంతోష్, ఎంపీడీవో ప్రకాష్ రావు, , ఎంఈఓ కళ రాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్వీ కళాశాల ముందు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ధర్నా








## విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్

## విద్యార్థుల అక్రమ అరెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలింపు

## సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

**అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్ వి డిగ్రీ కళాశాల ముందు విద్యార్థులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం అడ్మిషన్లు జాయిన్ చేయించుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు కళాశాలకు చెల్లించేది లేదని చెప్పి నమ్మించి, ఇప్పుడు మాత్రం వేలల్లో ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గత 20 రోజులుగా కళాశాలకు తిరుగుతున్నప్పటికీ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదన్నారు. కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించిన పేద విద్యార్థులు పలు ఎంట్రన్స్ పరీక్షలు రాసి కౌన్సిలింగ్ కు హాజరు కావాల్సి ఉందన్నారు కౌన్సిలింగ్ జరుగుతున్నప్పటికీ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఆందోళనకు లోనవుతున్నారన్నారు. ఉన్నత చదువులు చదవాలనే పేద విద్యార్థుల ఆకాంక్ష నెరవేరడం లేదన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మిగిలిందన్నారు. ఒకవైపు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్షిప్స్ సకాలంలో రాకపోవడం మరోవైపు యాజమాన్యాలు ఫీజుల పేరుతో వేధించడంతో విద్యార్థులు అర్ధాంతరంగా చదువులు మానేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. స్టేషన్ నుండి విడుదలైన అనంతరం విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు కు వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. తక్షణమే విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని లేనిపక్షంలో ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పులుసు శ్రవణ్, గణేష్ నాగరాజు మనీ శివ, దివ్య తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు

## మరో 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంత్రి పొంగులేటికి వినతి.

## గణపసముద్రం భూ నిర్వాసితులకు వారి డిమాండ్కు తగ్గట్టుగానే నష్టపరిహారం.

## వే సైడ్ మార్కెట్ తో తొలగిన ఇబ్బందులు.

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.





**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** రానున్న 3 సంవత్సరాల్లో వనపర్తి నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమేలక్ష్యమని , వనపర్తి నియోజకవర్గంను సంబంధిత గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దత్తత నియోజకవర్గం గా తీసుకోవడం జరిగిందని ఇళ్ల మంజూరుకు ఇబ్బందులు ఏమి ఉండవని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలో రూ.1కోటి 90 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను ఆయన ప్రారంభించారు ఈ మార్కెట్ నిర్మాణంతో ఖిల్లా ఘణపురం మండల చిరు వ్యాపారులందరికి మార్కెట్ ఇబ్బందులు తొలిగాయని ఆయన పేర్కొన్నారు మార్కెట్లో వ్యాపారాస్తులకు డిప్పు పద్ధతి ద్వారా వారి వారి స్థలాలను కేటాయిస్తారని అప్పటివరకు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే సూచించారు.అనంతరం మండల పరిధిలోని 30 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 23 మంది సి.ఎం.ఆర్.ఎఫ్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులనులిబి అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించే ఎమ్మెల్యే మాట్లాడారులిబి20 నెలలో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన హామీలతోపాటు ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతి కుటుంబానికి నేడు రేషన్ కార్డులు మంజూరయ్యాయని సన్న బియ్యం పంపిణీ నిరుపేద కుటుంబాలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు పదేళ్ల కాలంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే నేడు హామీలను అమలు చేస్తూ నిరుపేదలకు అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే తెలిపారు రైతులకు యూరియా కొరత ఎక్కడ లేదని మనకు ఇవ్వాల్సిన యూరియాను ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల ఇబ్బందులతో ఆటలాడుకుంటుందని ఆయన విమర్శించారు వనపర్తి నియోజకవర్గంలో గతంలో తవ్విన కెనాల్లకు బొక్కలు పెట్టి అభివృద్ధి చేశామని బిల్లులు దండుకున్న నాయకులు ఎవరో ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి ఘణపురం మండలంలోని గణప సముద్రం రిజర్వాయర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు వారి డిమాండ్ కు తగ్గట్టుగానే ఎకరాకు 12 లక్షల 60 వేల రూపాయలను చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు గతంలో అభివృద్ధి కేవలం శిలాఫలకాలకే పరిమితమై ఉండేదని నేడు గ్రామ గ్రామాన అభివృద్ధి పనులు ఎంతో వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారులిబి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున బరిలో ఉండే ప్రతి వ్యక్తిని మీరు గెలిపించాలని ఇతరులు గెలిస్తే అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని ఎమ్మెల్యే అన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు విజయ్ కుమార్, సాయి చరణ్ రెడ్డి క్యామ వెంకటయ్య, వెంకట్రావు, రవి నాయక్, ఆగారం ప్రకాష్ యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, గంజాయి రమేష్ మార్కెట్ యార్డ్ పెద్దమందడి మాజీ జెడ్పిటిసిలు వెంకటస్వామి , రమేష్ గౌడ్ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారులిబి

# విద్యార్థులచే మట్టి గణపతుల తయారీ



**అక్షర విజేత, ఏర్గట్ల :** వినాయక చవితి పండగను పురస్కరించుకొని ఏర్గట్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టితో గణపతిలు చేసి అందరిని అలరించారు. సుమారు వందకు పైగా విద్యార్థులు ఈ మట్టి గణపతులను వివిధ ఆకృతులలో చేయడం జరిగింది. విద్యార్థులకు ప్రకృతి పట్ల అభిమానం కలిగించడం, పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు అందరు కూడా నడుం బిగించే విధంగా విద్యార్థులచే మట్టి గణపతులు సిద్ధం చేసి వాటిని పండుగ రోజున ఇంటి లోపల పూజల కోసం వినియోగించడం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గూర్చి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కొమరగిరి కృష్ణాచారి మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడం కోసం పాటుపడాలని దానిలో భాగంగానే మట్టితో తయారుచేసిన విగ్రహాలను ఇంటి లోపల ప్రతిష్టించుకొని నిమజ్జనం రోజున ఈ మట్టి గణపతులను నీళ్లలో వదలడం ద్వారా ఇలాంటి నీటి కాలుష్యం ఉండదని అందుకే ప్రతి ఒక్కరు మట్టి గణపతులతో పూజలు నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్ రాజనర్సయ్య, రాజేందర్, ఎస్ శ్రీనివాస్ విజయ్ ,రాజశేఖర్, కె.శ్రీనివాస్, ప్రవీణ్ శర్మ, గంగా మోహన్, జ్యోతి , కోమలి పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాలను ఆలయం పేరిట కబ్జా





**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలోని లక్షలు విలువచేసే సింగరేణి స్థలాన్ని ఆలయం పేరిట కాజేసే యత్నం చేస్తున్నారు. సింగరేణి ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు సైతం ఈ కబ్జాకు సహకరిస్తున్నారు. స్థానిక సూపర్ బజార్ చౌరస్తా దగ్గరలో పట్టణ నడిబొడ్డున దాదాపు ఎనిమిది నుండి పది గుంటల సింగరేణి స్థలాన్ని కబ్జా చేసి కన్యకాపరమేశ్వరి ఆలయం పేరిట ఓ కుల సంఘం గత సంవత్సరం ఆ స్థలం చుట్టూ సిమెంట్ బ్రిక్స్ తో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టగా వివిధ పత్రికలల్లో వచ్చిన కథనాలను ఆధారం చేసుకుని సమాచారం అందుకున్న సింగరేణి అధికారులు ఈ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు లేవని నోటీసులు అంటించి సిమెంట్ బ్రిక్స్ లతో ఏర్పాటు చేసిన ప్రహరీ గోడను కూల్చివేసారు. అనంతరం ఆ స్థలం చుట్టూ తమదైన శైలిలో కంచె వేసారు. ఈ కంచె ఏర్పాటు చేసే సమయంలో కొందరి రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గిన సింగరేణి సిబ్బంది ఆ స్థలాన్ని కాపాడటం కోసం కంచె వేసారో లేక ఆ సంఘం వారి రక్షణకోసమే వేసారో అన్నట్టు అంత అందంగా సింగరేణి సంస్థ డబ్బులతోనే ఆ సంఘం వారికి తమ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు వీలుగా సింహ ద్వారం వదిలిపెట్టి కంచె వేసారు. ఇక్కడనే కొందరు సింగరేణి అధికారులు తమ చేతివాటాన్ని ప్రదర్శించి కబ్జాకు సహకరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. తాజాగా ఇదే స్థలంలో వినాయక మండపం పేరిట తాత్కాలిక అనుమతులు తీసుకొని వెనక భాగంలో శాశ్వత నిర్మాణం చేపట్టారు. ఈ విషయం ఆనోటా ఈ నోట బయటకు రాగా విషయం తెలుసుకున్న ఆ కులసంఘం వారు హుటాహుటీన ముందున్న షెడ్డును తొలగించి ఇక్కడ ఏ నిర్మాణం చేపట్టలేదు అన్నట్లుగా వెనకాల ఉన్న నిర్మాణానికి రూటు క్లియర్ చేసుకున్నారు. నిరుపేదలు తమ పొట్టకూటి కోసం చిన్న చిన్న టేలాలు ఏర్పాటు చేసుకుంటే వాటిని అడ్డుకునే ఈ సింగరేణి అధికారులు డబ్బు పలుకుబడి ఉన్న ఈ సంఘానికి ఎందుకు వత్తాసు పలుకుతున్నారని సింగరేణి సంస్థ సి అండ్ ఎమ్ డి తక్షణమే స్పందించి విలువైన సింగరేణి ఆస్తులను పరిరక్షించాలని కబ్జాకు సహకరిస్తున్న సింగరేణి అధికారులపై విజిలెన్స్ ఎంక్వైరీ చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. సందట్లో సడేమియా అంటూ అదే కుల సంఘానికి చెందిన మాజీ ప్రెసిడెంటు ఆ స్థలంలోని కొంత భాగాన్ని కబ్జా చేసుకుని ఇది అంతా నాదే అని హుకుం జారీ చేసాడు. అంతా తెలిసి ఏమి చేయాలో తెలియని నిస్సహాయ స్థితిలో ఆ సంఘం వారు ముక్కున వేలేసుకుని ఒకింత ఆశ్చర్యానికి గురైయ్యారు. అసలుకే మోసం వస్తుందని వెంటనే అతనిని ప్రెసిడెంట్ పదవినుంచి తప్పించారు. ఆ కబ్జా స్థలానికి కూడా కంచె నిర్మించలేదు ఈ సింగరేణి అధికారులు. ఆ స్థలానికి రాచ మార్గం కోసం అడ్డుగా ఉన్న కాలువపై రాకపోకలు నిర్వహించుకునేందుకు సిమెంటుతో ర్యాంపు నిర్మాణం చేయించుకున్నాడు.

## ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలి

మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని కాపాడాలి

ఏ సి ఆర్ భృంగీ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన కార్యదర్శి ఏ ప్రమీల చంద్రశేఖర్










**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఏసిఆర్ బృంగి విద్యాసంస్థల కార్యదర్శి ఏ ప్రమీల చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న బృంగి కళాశాలలో బృంగి విద్యా సంస్థల చైర్మన్ ఏ ప్రమీల చంద్రశేఖర్ మట్టి వినాయకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని అన్నారు .ప్రతి సంవత్సరం మట్టి గణపతి కార్యక్రమం చేయడం జరుగుతుందని అన్నారు. మన అందరి సామాజిక భాధ్యతగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులనే పూజించాలని ఆమె అన్నారు. రసాయనాలతో తయారు చేసిన వినాయకులను పూజించడం వలన పర్యావరణం దెబ్బతింటుందని, ప్రతి%ొ

## సామజిక భద్రత పథకాల్లో ప్రజలు భాగస్వాములు కావాలి





**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం యూబిఐ బ్యాంకు గణపురంబ్రాంచి ఆధ్వర్యంలో బుద్ధారం గ్రామమంలో జన సురక్ష పథకాలు యూబిఐ బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సదస్సు లో బ్యాంకు యూబీఐ బ్యాంకు మేనేజర్ ఎండీ యాకుబ్ పాషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంకులో అకౌంట్ కలిగి ఉండాలి అని జీరో అకౌంట్ పీఎంజేడీవై గురించి వివరించారు.భీమా చేసుకోవాలి ధీమాగా ఉండాలి అని ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన సంవత్సరానికి 436/రూ" తో సహజ మరణం ద్వారా 2-లక్షలు,ప్రధాన మంత్రి సురక్ష భీమా ద్వారా 20రూ తో ప్రమాద వశత్తుగా మరణిస్తే 2లక్షలు భీమా వస్తుంది అన్నారు, అటల్ పెన్షన్ యోజన లో 18 నుండి 40సంవత్సరాల చేరి వయసు తగిన ప్రీమియం చెల్లిస్తే 60సంవత్సరం నుండి 1000రూ నుండి 5000రూ పెన్షన్ తీసుకోవచ్చు తెలియజేసారు యూబీఐ బ్యాంకు సేవలు వినియోగించువాలి క్రాప్ లోన్స్, మహిళ సంఘాల రుణాలు డిపాజిట్, గోల్డ్ లోన్స్,డైరీఫ్రామ్, కోళ్ల ఫ్రామ్, గొర్రెలు పెంపకం, ట్రాక్టర్, హార్వెస్టర్ మొదలగు రుణాలు గురించి వివరించారు. యూబీఐ లోతీసుకున్నవారు సకాలం లో వడ్డీ చెల్లించి వారి యొక్క క్రెడిట్ స్కోరు కాపాడుకోవాలని సూచించారు.సైబర్ నేరాలపై ఖాతా దారులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు పాటించి తమ ఖాతాను భద్రంగా కాపాడుకోవాలి అన్నారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులు ఎల్ డి ఎం ఏ తిరుపతి భూపాలపల్లి, యూబీఐ బ్యాంకు మేనేజర్ యం డీ యాకుబ్ పాషా, ఫీల్డ్ ఆఫీసర్ సి ఎస్ ఎల్ కౌన్సిలర్స్. బుర్ర సాగర్ కె రామకృష్ణ,రైతులు,యువకులు, మహిళలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు తప్పక నిబంధనలు పాటించాలి






**అక్షర విజేత రామకృష్ణాపూర్ :** రామకృష్ణాపూర్ పట్టణంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బజార్ ఏరియాలో వినాయక విగ్రహాలు పూజా సామాగ్రి అమ్మకాలు కొనుగోళ్లతో సందడిగా పండగ వాతావరణం ఏర్పడింది. గణేష్ మండపాల నిర్వహకులు ఈరోజు నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి మండపాల ను ప్రతిష్టాపన ఉత్సవానికి తయారుచేస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మండపాల నిర్వహకులు నిబంధనలను పాటించాలని విగ్రహాలను ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలని అన్నారు. నిర్వాహకులు ప్రతి ఒక్కరూ పోలీస్ అలాగే విద్యుత్ శాఖ నుండి తప్పక అనుమతి తీసుకోవాలని కోరారు విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని నిపుణులతోనే పనులు చేయించాలని మండపాల కోసం రోడ్లను పూర్తిగా మూసి వేయొద్దని ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని తెలిపారు డీజేలకు అసలు అనుమతి లేదని రాత్రి పది గంటల తర్వాత మైకులు వాడొద్దని అన్నారు మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని విద్యుత్ ప్రమాదాలు అగ్ని ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మండపాల వద్ద విజిటర్స్ బుక్ ఏర్పాటుచేసి నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు తెలుపుతూ ఫోన్ నెంబర్లు స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు.

## వినాయక చవితి నవరాత్రుల దృష్ట్యా నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు





**అక్షర విజేత, చొప్పదండి :** చొప్పదండి మండల కేంద్రంలో,గ్రామాలలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ నవరాత్రుల్లో భాగంగా ఎటువంటి ప్రమాదాలు,అవాంచనీయ సంఘటనలు,తప్పిదాలు, శాంతిభద్రతల కు భంగం కలగకుండా చొప్పదండి మండల పోలీసు శాఖ , రెవెన్యూ విభాగం, ఆరోగ్య శాఖ, మునిసిపల్ కార్పొరేషన్, అగ్నిమాపక శాఖ , మండల పంచాయతీ రాజ్ శాఖ ,విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో గణపతి ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం, సమన్వయ సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశం లో వివిధ శాఖల అధికారులు,మాట్లాడుతూ తీయవలసిన జాగ్రత్తలు,పాటించవలసిన నియమాల గురించి తేలిపారు. కల్పించాల్సిన సౌకార్యాల గురించి గణేష్ ఉత్సవ నిర్వాహకుల ద్వార సలహలు, సుచనలు అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల విషయం లో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు,ప్రమదాలు జరగకుండా చొప్పదండి ఎస్ఐ నరేష్‌రెడ్డి గణపతి ఉత్సవ నిర్వాహకులకు సూచనలు ,సలహాలు ఇచ్చారు.వాటిలో గణపతి విగ్రహాలను తరలించేటప్పుడు విద్యుత్ తీగలను గమనిస్తు వెల్లలని లేకుంటే ప్రమాదాలు జరుగుతాయని,మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు దీపాల ద్వారా లేదా షార్ట్ సర్యూట్ ద్వారా జరగకుండా చూసుకోవాలన్నారు.ఒకవేళ జరిగితే మంటలను అదుపు చెయ్యటానికి అందుబాటులో కావాల్సిన పరికరాలు ఉంచుకోవాలన్నారు.మరియ సోషల్ మీడియా లో వచ్చే పుకార్లను నమ్మొద్దన్నారు మరియు గణపతి ఉత్సవ నిర్వాహకులకు మండపాల వద్ద రాత్రి సమయాల్లో పడుకోవాలన్నారు తద్వారా మండపాల వద్ద రక్షణ ఉంటుందనీ,నవరాత్రుల ఉత్సవాలను సోదరభావంతో ఇతరులకు ఇబ్బంధి కలగకుండా జరుపుకోవలని ఎస్.ఐ. నరేష్ రెడ్డి తేలిపారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ కరీంనగర్ నుండి సరఫరా చేసిన 300 మట్టి గణపతులను మున్సిపల్ కమిషనర్ నాగరాజు పట్టణ ప్రజలకు పంపిణీ చేశారు గణపతుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ అంజయ్య ఇన్చార్జి రవీందర్ ఇంచార్జ్ రెవిన్యూ అధికారి జూనియర్ సహాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అధికారుల కనుసన్నలలోనే అక్రమ మట్టి తోలకాలు

లించ్చిపోతున్న అక్రమ మట్టి మాఫియా

మట్టి ట్రాక్టర్లను అడ్డుకున్న సిపిఎం పార్టీ నాయకులు

గుట్టలకు గుట్టలు తరిగిపోతున్న చోద్యం చూస్తున్న అధికారులు

అక్రమార్కులను అడ్డుకోకపోతే ప్రజా సమీకరణతో అడ్డుకొని తీరుతామని

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ హెచ్చరిక



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ సమీపంలో గల గుట్టలనుండి అక్రమార్కులు అనుమతులు లేకుండా గ్రావెల్ తోలుతున్న ట్రాక్టర్లను మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. మట్టి మాఫియా ఇష్టానుసారంగా గ్రావెల్ తోలకాలతో రెచ్చిపోతూ ప్రశ్నించిన వారిపై ఎదురుదాడులకు పాల్పడుతున్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు అనుమతులు ఉన్నాయా? లేవా? అట్టి వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో సంబంధిత అధికారులు ఎవరైనా వివరణ ఇచ్చేదాకా వాహనాలను కదలనియమని ధర్నా చేశారు. అక్కడ పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పరిస్థితిని గమనించిన స్థానిక పంచాయతీ కార్యదర్శి అక్రమ మట్టి తోలకాలు జరక్కుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.మండలంలో పలు గుట్టల నుండి గత రెండు నెలలు గా భారీ ఎత్తున రేయి, పగలు అనే తేడా లేకుండా గ్రావెల్ తోల్కాలు తోలుతున్న అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధజమెత్తారు. ప్రకృతి సంపదకు ఆటంకాలు కలిగిస్తూ దండుకుంటున్న మట్టి మాఫియాకు అధికారుల అండదండలు ఉన్నాయని విమర్శించారు.తెలంగాణ సంపదను ఆంధ్ర రాష్ట్రానికి తరలిస్తున్న ఎటువంటి చలనం లేకుండా ఉదాసీన వైఖరితో వ్యవహరిస్తూ నిద్ర పోతున్నారని ఆక్షేపించారు. అనుమతులు లేని వాహనాలు భారీ లోడుతో తాసిల్దార్ కార్యాలయం ముందుండి వెళుతున్న పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటో చెప్పకనే చెప్తుందన్నారు.25 కోట్ల రూపాయలతో ఎర్రుపాలెం నుండి ఆంధ్ర సరిహద్దు వరకు నూతనంగా పోసిన రోడ్డు భారీ లోడుతో వాహనాల రద్దీ పెరగటంతో రోడ్లు ధ్వంసమై ప్రమాదాలకు నిలయ మారాయిఅన్నారు. ముందస్తుగా సమాచార హక్కు చట్టం ద్వారా తాసిల్దారుని కలిసి సమాచారం కోరిన నేటి వరకు ఆ ఊసుసే లేదన్నారు.ఈ పరిస్థితులను బట్టి పూర్తిగా అధికారుల సహకారం మట్టినాపియకు అందుతుందనటంలో సందేహం లేదన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే ఖమ్మం జిల్లా కలెక్టర్ను కలిసి పరిస్థితులను వివరిస్తామన్నారు. ఇప్పటికైనా అక్రమార్కులను అనుమతులు లేని వారిని పై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆయా గ్రామ ప్రజలను సమీకరించి అక్రమ తోలకాలను అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్మిక సంఘం మండల కార్యదర్శి గామాసు జోగయ్య, చిత్తూరు కిషోర్,కూడెల్లి నాగేశ్వరరావు,డి వైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు,కోలా నాగేశ్వరరావు,ఎడ్ల సంగయ్య, కోట చిన్న వెంకయ్య, గండేపపల్లి కోటేశ్వరరావు, చిత్తూరు కృష్ణ, బట్ట కుమారి, కొత్తపల్లి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మండలి నిర్వాహకులు తప్పక నిబంధనలు పాటించాలి

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** జిల్లాలో గణేష్ నవరాత్రి వేడుకలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ మండలి నిర్వాహకులు తప్పక పాటించాల్సిన నిబంధనలను వెల్లడించారు. ఎస్పీ మాట్లాడుతూ డి.జె లకు పూర్తిగా నిషేధం విధించామని, రాత్రి 10 గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లు వినిపించరాదని స్పష్టం చేశారు. విగ్రహాల ఏర్పాటు కోసం ప్రజల నుండి బలవంతపు విరాళాలు వసూలు చేయరాదని హెచ్చరించారు. మండపాలను ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేయాలని, మహిళలు%-%యువతులపై ఎలాంటి వేధింపులు జరగకుండా చూసుకోవాలని తెలిపారు. అతిగా శబ్ధం చేసే డి.జేలు, హైఫై సౌండ్ సిస్టమ్స్ వాడరాదని, సౌండ్ 12 డెసిబెల్స్ మించకూడదని సూచించారు. వర్షం సమయంలో మండపాలపై పాల్థిన్ కవర్లు వాడాలని, విద్యుత్ తీగలు నాణ్యమైనవే ఉపయోగించాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ కోసం నీటి బకెట్లు, ఇసుక బకెట్లు, ఫైర్ బాల్స్ తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. నిమజ్జనం రోజున క్యూ పద్ధతి పాటిస్తూ భక్తులను నియంత్రించాలని, చిన్నపిల్లలను ఊరేగింపులోకి తీసుకురావొద్దని చెప్పారు. టపాసులు, పేకాట, మద్యపానం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. "ప్రజల సహకారంతోనే గణేష్ ఉత్సవాలు విజయవంతం అవుతాయి. అందరూ పోలీసుల సూచనలు పాటించి, శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలి" అని ఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## చేవెళ్ల కేంద్రంలో ఉండే చిరు వ్యాపారస్తులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల కేంద్రంలోని చిరు వ్యాపారుల డబ్బాలను ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని తొలగిస్తున్నందున వారికి ప్రత్యామ్నాయమైన స్థలాన్ని వారి కేటాయించాలని వారికి ప్రభుత్వం ఆర్థికంగా కూడా వారి డబ్బులను సాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజవర్గం కన్వీనర్ కే రామస్వామి జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం ఒక ప్రకటనలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ చిన్న వ్యాపారస్తులకు డబ్బాలే ప్రత్యామ్నాయం వాళ్ల షట్టర్లు కానీ లేవు చాలా చిన్న వ్యాపారస్లు రోజువారీగా చేసుకుని జీవనం సాగిస్తారు ప్రభుత్వం తక్షణమే ఆలోచించి వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం సిపిఐ సీనియర్ నాయకుడు ఎం సుధాకర్ గౌడ్, పాపయ్య ఎండి ఏసు తదితరులు పాల్గొన్నారు

## యూరియాను సకాలంలో రైతులకు అందించాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు యూరియా సకాలంలో సరఫరా చేయాలని కోరుతూ అన్ని మండల కేంద్రాలు జిల్లా కేంద్రాలు డివిజన్ కేంద్రాల్లో ధర్నాలు చేయాలని రైతు సంఘం ఇచ్చిన పిలుపుమేరకు చేవెళ్లలోని ఆర్డిఓ డివిజన్ కార్యాలయం దగ్గర రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం నియోజకవర్గబాధ్యుడు ఎం సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ కే రామస్వామిరైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం ప్రభు లింగం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని రైతులకు యూరియా సకాలంలో అందించాలని యూరియా దొరకక రైతులు కష్టపడుతున్నారని నకిలీ ఎరువులను నకిలీ మందులను తక్షణమే అరికట్టాలని రైతు సంక్షేమం కోసం సబ్సిడీలు ఇవ్వాలని వారి సందర్భం కోరారు గత ప్రభుత్వాలు రైతులకు కొన్ని సబ్సిడీలు ఇచ్చి ఇప్పుడున్న ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీ తీసేయడం భావ్యం కాదని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రైతు నాయకులు ఎం సత్తిరెడ్డి పాపయ్య మహిళా రైతులు వెంకటమ్మ గంగోత్రి దేవి లలిత తదితరులు పాల్గొన్నారు

## వినాయక పూజల నిలిపివేత పై హిందూ సంఘాల ఆగ్రహం



**అక్షర విజేత,చేవెళ్ళ :** చేవెళ్లలోని తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజీలో 12 ఏళ్లుగా విద్యార్థులు, అధ్యాపకులు కలిసి నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలను ఈసారి కొత్తగా వచ్చిన ప్రిన్సిపల్ చిన్నప్ప రెడ్డి నిలిపివేయాలని చెప్పడంతో కళాశాల ఆవరణలో వివాదం రేగింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, హిందూ సంఘాలతో పాటు బీజేపీ నాయకులు కూడా పాఠశాలకు చేరుకొని ప్రిన్సిపాల్ ని వివరణ కోరారు. ప్రతి శుక్రవారం ముస్లిం విద్యార్థులకు నమాజ్‌కు అనుమతి ఇస్తూ, హిందూ పండుగలకు ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని తల్లిదండ్రులు, హిందూ సంఘాలు, బీజేపీ నేతలు ప్రశ్నించారు. 12 ఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయాన్ని ఒక్కసారిగా నిలిపివేయడం సరైన నిర్ణయం కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరణ కోసం విద్యాధికారులకు ఫోన్ చేయగా, సంప్రదాయంగా జరుపుకుంటే అభ్యంతరం లేదని చెప్పడంతో ఇన్చార్జి ప్రిన్సిపల్ వినోద్ కుమార్ వెనక్కి తగ్గి.వినాయక చవితి ఉత్సవాలు జరపడానికి అంగీకరించారు. దీంతో పాఠశాలలో నెలకొన్న ఉద్రిక్తత సద్దుమణిగింది.

## మృతులకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా సంఘాలు రోడ్డుపై ఆందోళన

చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలొ చోటుచేసుకుంది

మృతులకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా సంఘాలు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా ఆందోళన



**అక్షర విజేత, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణకేంద్రంలోని బీజాపూర్ జాతీయ రహదారిపై సోమవారం చేవెళ్ల నుండి వికారాబాద్ వెళ్తున్న మోటర్ బైక్ ని వెనక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో బైక్ పై ప్రయాణిస్తున్న తండ్రి కూతురు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతులకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా సంఘాలు చేవెళ్ల పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా ఆందోళన నిర్వహించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘటన స్థలానికి వచ్చి తమకు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మృతుల కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి మృతుడి కుటుంబానికి 3 ఎకరాల భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగము, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రభుత్వం తరఫున మృతుడి కుటుంబానికి ఇస్తామని హామీ ఇవ్వడంతో కుటుంబ సభ్యులు శాంతించారు. ధర్న విరమించారు. సుమారు రెండు గంటలపాటు రోడ్డుపై బైఠాయించడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు చేవెళ్ల, షాబాద్ సీఐలు భూపాల్ శ్రీధర్, కాంత రెడ్డి లు రోడ్డుపై ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. లారీ డ్రైవర్ పై కేసు నమోదుచేశామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు

## ఎమ్మెల్యే చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ



**అక్షర విజేత చొప్పదండి :** చొప్పదండి మండలంలోని కాట్నపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ గన్ను రాజు ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని మట్టి గణపతులను గ్రామస్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను ఉపయోగించడం మంచి పరిణామమని, రాబోవు కాలంలో నియోజకవర్గంలో అన్ని చోట్లా వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉపయోగించేలా అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### మదన్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సోలిపేట రమేష్



**అక్షర విజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మదన్ పల్లి పంచాయతీ కార్యదర్శి సోలిపేట రమేష్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. మంగళవారం మదన్ పల్లి పంచాయతీ కార్యదర్శి సోలిపేట రమేష్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడారు. మదన్ పల్లి గ్రామానికి 9 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు. 9 మందికి ప్రొసీడింగ్ ఆర్డర్లు వచ్చినవని తెలిపారు. 9 మంది లబ్దిదారులు బేస్మిట్ నిర్మాణాలపై ప్లింత్ బీములు నిర్మాణం పూర్తి చేసుకున్నారని తెలిపారు.నల్గురు లెంటల్ లెవెల్ గోడల నిర్మాణం పూర్తి చేశారు అని అన్నారు. ఎల్క శోభ భర్త నాగయ్య స్లాబ్ లెవల్ గోడలు నిర్మాణం కూడా పూర్తి చేశారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు బిల్లపాటి రాజేందర్ రెడ్డి, యాలాల జగదీశ్వర్, రావులపల్లి నాగమణి, ఈరగళ్ళ లక్ష్మయ్య, మంగలి పెంటమ్మ, లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన హితవు పలికారు. ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

## క్రీడాకారునికి చేయూత



**అక్షర విజేత గజ్వేల్ :** డొనేషన్ దు ఫర్ నేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన థైక్వాండో మాస్టర్ చింతకాయల స్వామి తన విద్యార్థి తోట శ్రీహర్షతో కలిసి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ఒడిశా రాష్ట్రానికి వెళ్ళనున్నారు.క్రీడలలో ప్రతిభను ప్రదర్శించడానికి,గ్రామం పేరును వెలుగొందించడానికి ఆయన చూపుతున్న కృషి నిజంగా గర్వించదగ్గది అని,వారి ప్రయాణ ఖర్చులు మరియు ఇతర అవసరాల కోసం డొనేషన్ సంస్థ తరఫున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సహాయం ద్వారా గ్రామస్థులు,విద్యార్థులు మరింత ప్రోత్సాహంతో ముందుకు సాగుతారని ఆశిస్తున్నామని, దాతలుగా ముందుకు వచ్చి సహాయం అందించిన సాయిరాం, అనురాగ్, అనిత, కవిత, జ్యోతి, హరీష్, ఐశ్వర్య అన్నారు. ఈ సహకారం ద్వారా క్రీడా రంగంలో మన గ్రామానికి చెందిన ప్రతిభావంతులు మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని డొనేషన్ సంస్థ గట్టి నమ్మకం వ్యక్తం చేస్తోంది అని తెలిపారు.

## చేతనైనంత వరకు సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేద్దాం

### టుబాకో కంట్రోల్ "హీరో" అవార్డ్ గ్రహీత మాచన రఘునందన్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** "మాచన"మాటలతొనే "స్మోకింగ్ మానేశాం.!"జనంలో ఈ స్పందననే గొప్ప పురస్కారం టుబాకో కంట్రోల్ "హీరో" అవార్డ్ గ్రహీత మాచన రఘునందన్ స్మోకింగ్ ఎంతో మంది జీవితాల్లో అంధకారంకు కారకమౌతోంది, చేతనైనంత వరకు సమాజంలో మార్పు కోసం ప్రయత్నం చేద్దాం అనే సంకల్పంతోనే ముందుకు వెళ్తున్న తప్ప జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక అవార్డు వస్తుందని ఏ నాడు అనుకోలేదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ, పొగాకు నియంత్రణ అంతర్జాతీయ అవార్డు గ్రహీత మాచన రఘునందన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహం, ప్రోత్బలంతో చండీగఢ్ లోని సైఫర్ (స్ట్రాటజిక్ ఇన్స్టిట్యూట్ ఫర్ పబ్లిక్ హెల్త్ రీసెర్చ్) ప్రదానం చేసిన నేషనల్ టుబాకో కంట్రోల్ హీరో అవార్డ్ ను ఈ రోజు తన మాతృమూర్తి చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. తనయుల ఉన్నతి నే కన్న వాళ్లు కోరుతారని, వాళ్ళ కోసం ఐనా చెడు అలవాట్లకు గుడ్ బై చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ సూచించారు. 20 ఏళ్ళ కృషి ఫలితాన్ని అవార్డు రూపం లో అమ్మ చేతులు మీదుగా..అందుకోవడం మహదానందం అని రఘునందన్ అన్నారు. దేశ వ్యాప్తంగా 1000 వైద్య నిపుణులు పోటీ పడ్డ ఈ అవార్డు ను 100 మంది ని స్క్రూటినీ చేసి వారిలో 20 మందిని ఎంపిక చేసి ఇచ్చారని "మాచన" చెప్పారు. దక్షిణ భారతదేశం నుంచి ఎంపిక అయ్యే ఘనత మాత్రం తనకు ఒక్కరికే దక్కడం గర్వించదగ్గ విషయమని రఘునందన్ హర్షం వ్యక్తం చేశారు.తన ఐదు పదుల జీవితం లో సొంత ఇల్లు లేకపోయినా జనం కోసం మంచి చేస్తున్న, అనే ఆత్మ సంతృప్తి ఉందన్నారు.

# యూరియా పంపిణీ బాధ్యత కేంద్ర ప్రభుత్వముదే

### కాంగ్రెస్ పార్టీ మండల స్టీరింగ్ కమిటీ,



**అక్షర విజేత:చిగురుమామిడి :** తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆరోపించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ దేశ అవసరాలకు సరిపడా ఉత్పత్తి దిగుమతులు లేకపోవడంతోనే యూరియా కొరత నెలకొందని కేంద్ర ప్రభుత్వం తమ నిర్లక్ష్యాన్ని కప్పిపుచ్చేలా మాట్లాడటం సరికాదన్నారు. రైతుల యూరియా కష్టాలు తీర్చాల్సిన బాధ్యతను మరచి రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. యూరియా కొరతలపై తెలంగాణ రైతాంగం నిజ నిజాలను,వాస్తవాలను గమనిస్తోందని అన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ ఖరీఫ్ సీజన్ కు తెలంగాణ రాష్ట్రానికి సరఫరా చేయాల్సిన యూరియా 9.8 లక్షల మెట్రిక్ టన్నులు కాగా ఈ ఆగస్టు నెలాకరుకు 8.3 లక్షల మెట్రిక్ టన్నులు రావలసి వుంది. కానీ ఇప్పటివరకు కేవలం 5.72 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారన్నారు. రాష్ట్రాలకు సరిపడా యూరియా సరఫరా చేయలేని కేంద్ర ప్రభుత్వం తమ అసమర్థను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వంపై నిందలు వేస్తుందన్నారు. యూరియా కొరతపై కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంటు ముందు ధర్నాలు చేస్తుంటే, బిఆరెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా ధర్నాలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. రాష్ట్రములో ఒకేసారి 2 లక్షల రుణమాఫీ చేసిందని, రైతు భరోసా ఇచ్చి రైతు సంక్షేమం కోసం పాటుపడుతుంటే బీజేపీ, బి.ఆర్.ఎస్ పార్టీలు కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తున్నాయని విమర్శించారు.ఈ సమావేశములో కాంగ్రెస్ పార్టీ మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు గీకురు రవీందర్, చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి పూదరి వేణు గోపాల్, బోయిని వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు శ్రీనివాస్ , సోషల్ మీడియా కో- కన్వీనర్లు బుర్ర శ్రీనివాస్, జిల్లేల రమేష్ లు పార్టీ నాయకులు కవ్వంపెల్లి సంజీవ్, సిరవేణి సంపత్, పెసరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

### పరిసరాలలో మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలి

### మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్



**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో డ్రై డే,ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్,ఏఎన్ఎం సుగుణ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని,మన చుట్టూ ఉన్న పరిసరాలలో మురుగునీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,ఇంటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని,పగిలిన కుండలు,టైర్లు,కొబ్బరి చిప్పలు,లేకుండా నీటి నిలువ లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలను మురికి నీటి గుంటలు లేకుండా చూసుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రైడే,ఫ్రైడే పాటించి ఇంటిలో అపరిశుభ్రంగా ఉన్న పనికిరాని వస్తువులను బయటపడేసి,ఇంటిని,ఇంటి పరిసరాలను శుభ్రపరచుకోవాలన్నారు.ఇంటిలోకి దోమలు రాకుండా దర్వాజలకు,కిటికీలకు,జాలిలు బిగించుకోని దోమల నుండి రక్షణ పొందాలన్నారు,నిద్రిస్తున్న సమయంలో దోమతెరలు వాడాలని,వేడివేడి ఆహార పదార్థాలు తినాలని,ఎవరికైనా జ్వరాలు,జలుబు,వాంతులు,విరోచనాలు,అయితే వెంటనే గ్రామంలో ఆశ వర్కర్స్ గాని,స్థానిక ఏఎన్ఎం కు గాని దగ్గరలో ఉన్న హాస్పిటల్లో సంప్రదించగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,అంగన్వాడీ టీచర్లు సంతోష,సుజాత,జైబునిసా,ఏపోఏ రవళి,ఆశ వర్కర్లు పద్మ, అనిత పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:** -వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## బీజేపీ శ్రేణులు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు అమలు చేయాలి

### గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్



**అక్షర విజేత గజ్వేల్ :** భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు అమలు చేయాలని మంగళవారం గజ్వేల్ మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.రైతు 2లక్షల రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు గాని,పెన్షన్ 2000 నుంచి 4000 పెంపునకు గాని,వికలాంగుల పింఛన్ల గాని,మహిళలకు 2500 భృతి గాని ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు నిర్వాహనలో అవకతవకలు జరుగకుండా అర్హులకు మాత్రమే లబ్ది పొందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు,అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్,మండల సినియర్ నాయకులు వాంజరి రాజు,జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్,చెప్యాల వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి లు ఇప్ప స్వామి, బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు భీనమైన ప్రభాకర్,శాతం స్వామి, మండల కార్యదర్శి కూర స్వామి,బీజేవైఎం నాయకులు అనిల్,మండల నాయకులు భాస్కర్ రెడ్డి,కర్నాల శ్రీనివాస్,గణపతి,బాచిని శివ ప్రసాద్,రామస్వామి,బాసు రాజు,అరవింద్ రెడ్డి,మహేష్, కనకయ్య,మల్లేశం,మహేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బడిపిల్లలతో మట్టి వినాయక విగ్రహాల తయారి





**అక్షరవిజేత వాజేడు :** వాజేడు నాగారం ఉన్నత పాఠశాలలోమంగళవారం పర్యావరణానికి హానిచేయని ప్రకృతి హితమైన వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి, విద్యార్థులకు పంపిణీ చేసారు.కృత్రిమ విషపూరిత రసాయన రంగులచే తయారుచేసిన విగ్రహాలు వాడుట వలన వాతావరణ కాలుష్యం,జల కాలుష్యం,వాయు కాలుష్యం కలిగే అవకాశాలు ఉన్నాయని ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పోరిక స్వరూప్ సింగ్,చల్లగురుగుల మల్లయ్య, వెంకట రమణ,రంగు ఆనంద్, పోరిక రవి కుమార్,బొగ్గం కుమార్ బాబు,కంచు ప్రభాకర్,షిండే రాజేష్,కోకిల శ్రీ రంగం,జర్పుల వస్య తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్ లో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న నగర మేయర్







**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం, 23 వ డివిజన్ నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ను లబ్ధిదారులు జై బున్నిసా సయ్యద్ , యనమద్ది లలిత , సింగారపు సాయి గణేష్ తదితరుల కు అందజేసిన ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా ముక్తార్ 1 టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎండీ . ఖాదర్ బాబా. ఇదే డివిజన్లో మరొక కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపుమేరకు నగర మేయర్ ఆదేశ%శీ% మేరకు మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే మహా యజ్ఞంలో భాగంగా 23వ డివిజన్ నందు ఇంటింటికి తిరిగి డివిజన్ ప్రజలకు పర్యావరణం పట్ల అవగాహన కల్పించి మట్టి ప్రతిమలను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో వారి వెంట 23 వ డివిజన్ అధ్యక్షులు ఎస్ డి మహమూద్ , డివిజన్ నాయకులు జి వి వి ఎల్ . నరసింహరావు , ఎస్ డి . మెహరాజుద్దీన్ , ఎస్ కె. ఖాదర్ బాబా తదితరులు ఉన్నారు .

## పక్షుల విక్రయ కేంద్రాలలో అటవీశాఖ అధికారుల తనిఖీలు

### యానిమల్ లవర్ షాప్ సీజ్






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పక్షుల విక్రయ కేంద్రాలలో అటవీశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతులు లేకుండా, పశుసంవర్ధక శాఖ ధ్రువీకరణ పత్రాలు లేకుండా పెంపుడు పక్షులు అడవి జంతువుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి అన్న సమాచారంతో నిజామాబాద్ ఎఫ్ డి ఓ సుధాకర్, ఎఫ్ ఆర్ వో సంజయ్ గౌడ్, రాధిక ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సోధాలు నిర్వహించారు. నగరంలోని మాలపల్లి, గోల్ హనుమాన్, బోధన్ రోడ్ లోని పక్షుల విక్రయ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. మాలపల్లి లోని యనిమల్ లవర్ షాప్ లో 4 అటవీ పక్షులు, 28 చిలకలు, 3 ర్యాండ్ ఎజాస్, 9 టైటార్ బర్డ్, 6 కానర్, 3 ప్లానెట్లను స్వాధీనం చేసుకున్నారు. యనిమల్ లవర్ షాప్ ను సీజ్ చేశారు. అనుమతులు లేకుండా పక్షులను విక్రయిస్తున్న నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.

## 163 వ నేషనల్ హైవే పై ఇసుక డంపింగ్.లోడింగ్.లారీల పార్కింగ్

163 జాతీయ రహదారిని పార్కింగ్ ప్లేస్ గా మార్చిన కంట.క్వారీ నిర్వాహకులు..

ఛత్తిస్గడ్ రాష్ట్రం నుండి లోడింగ్గో వచ్చిన 50 లారీలు బారులు..

ఎన్ఎచ్ ధ్వంసం,వాహనదారులకు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు...




**అక్షర విజేత వాజేడు** : టేకులగూడెం ఇసుక క్వారీ నిర్వాహకులు స్టాక్ యార్డ్ లో లోనకు ఉన్న ఇసుకను మిషన్లతో 163 వ జాతీయ రహదారిపై డంపింగ్ చేసి హైవే పైనే లారీలను నిలుపుదల చేసి లారీలలో దర్జాగా లోడింగ్ చేస్తున్నారు.టేకులగూడెం క్వారీ ఇసుకను టీజీఎండిసి ఆన్లైన్ లో బుకింగ్ పెట్టకున్న లోడింగ్ చేయడంపై లోకల్ ఉన్న యువకులు ఏ ఏవిధంగా లోడింగ్ చేస్తున్నారు,అక్రమంగా ఏమైన లోడింగ్ చేస్తున్నారా అని చర్చించుకుంటున్నారు.ఛత్తిస్గడ్ రాష్ట్రంలో లోడింగ్ అయిన ఇసుక లారీలు టేకులగూడెం క్వారీలో ఏర్పాటు చేసిన కంట పెట్టుకోవడానికి వచ్చిన లారీలను కంట నిర్వాహకులు 163 వ జాతీయ రహదారిపై నిలుపుదల చేసి కంట పెడుతున్నారు.టేకులగూడెం క్వారీ వద్ద 163 వ జాతీయ రహదారి ధ్వసం అవుతున్నది.బారులుగా లారీలు ఉండడంతో తెలంగాణ, ఛత్తిస్గడ్ రాకపోకలు చేస్తున్న భారీవాహనాలకు,ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఎన్ఎచ్ అధికారులు,పట్టించుకపోవడంతో ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.ఛత్తిస్గాడ్ నుండి వాజేడు,తెలంగాణ రాష్ట్రనికి వెళ్ళివస్తున్న వాహనాదారులు, ప్రయాణికులు టేకులగూడెం ఇసుక క్వారీలో 163 వ నేషనల్ హైవే పైన ఇసుకను డంపింగ్ చేయకుండా,లోడింగ్ చేయకుండా,లారీలను జాతీయ రహదారిపై నిలుపుదల చేయకుండా జాతీయ రహదారి అధికారులు,ఎన్ఎచ్ ఇంజనీర్లు,టిజీఎండిసి పిఓ చర్యలు తీసుకొవలని ప్రయాణికులు కోరుతున్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన నవ్యభారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు

5 బంగారు,3 రజత, 2 కాంస్య పతకాలు సాదించి అండర్ 16 బాలికల ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో మెరిశారు, సిహెచ్ ఉదయ్ 60 మీటర్ల పరుగు గోల్డ్ మెడల్ కార్తీక జావ్లిన్ త్రో గోల్డ్ మెడల్, అన్విత 60 మీటర్స్ పరుగు గోల్డ్ మెడల్, అద్విత లాంగ్ జంప్ గోల్డ్ మెడల్ అతుల్ పటేల్ బ్యాక్ త్రో గోల్డ్ మెడల్, క్రాంతి 600 మీటర్స్ సిల్వర్ మెడల్ లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ 60 మీటర్స్ పరుగు లో బ్రాంజ్ మెడల్, సుశాంత్ జావలిన్ త్రో బ్రాంజ్ మెడల్ లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సాధించారని పాఠశాల చైర్మన్ కె సంతోష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీదేవి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరఫున అభినందన సభను ఏర్పాటుచేసి క్రీడాకారులను అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత రెండు నెలలలో నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల తరఫున విద్యార్థులు పాల్గొని రెండు ఛాంపియన్షిప్ లు సాధించడం, నలుగురు విద్యార్థులు ఉదయ్, కార్తీక, ఆన్విత, అద్విత లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు చదువు తో పాటు ప్రత్యేకమైన క్రీడా ప్రణాళికను రూపొందించి, విద్యార్థులకు వివిధ క్రీడా అంశాలలో తర్ఫీదును ఇస్తున్నామని వారు తెలిపారు. గత సంవత్సర మా పాఠశాల తరఫున జాతీయస్థాయి హ్యాండ్ వాల్ పోటీల్లో పాల్గొన్న అంజలి జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. మెడల్ సాధించిన క్రీడాకారులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఏదైనా ఒక ఆటను ఎంచుకొని వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణను జాగ్రత్తగా చూసి పాటిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని హితవు చెప్పారు. నవంబర్ నెల లో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందని విద్యార్థులు దీనిని సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ లత ప్రిన్సిపల్ ఆంథోనీ వైస్ ప్రిన్సిపల్ సరిత ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులని పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించికుందాం

భక్తితో పాటు పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యతమన అందరి మీద ఉంది




**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా మట్టితో తయారు చేసిన విగ్రహాల గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బంక మట్టితో విద్యార్థుల చేత స్వయంగా గణపతి విగ్రహాలు తయ్యారు చేయించటం జరిగింది. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంతో అందమైనా గణపతి ప్రతిమలు తయ్యారు చేయటం జరిగింది.మట్టితో తయ్యారీ చేసిన విగ్రహాల వలన కలిగే లాభాలని వివరిస్తూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో (%ూఱా%) తయారు చేసిన విగ్రహాలు, కెమికల్ కలిసిన కలర్స్ ద్వారా తయ్యారు చేసిన విగ్రహాలు నీటిలో కరగవు, అలాగే పర్యావరణ కాలుష్యం కూడా ఏర్పడుతుందన్నారు. తుమ్మలూరు గ్రామ యువకుడు కటికల.యాదగిరి గ్రామ పరిధిలో ఉన్న పాఠశాలలోని విద్యార్థులకి మన ఊరు- మన బడి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మట్టితో తయ్యారు చేసిన విగ్రహాలని మాత్రమే పూజించాలన్నారు. ముఖ్యంగా వినాయక చవితి సందర్భంగా ఇంట్లో పూజించే విగ్రహం తప్పకుండ మట్టితో తయ్యారు చేసినదిగా ఉండాలని, దీనిద్వారా పర్యావరణ పరిరక్షణకి కోసం కృషి చేసిన వాళ్లమవుతమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి యాదగిరి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆయిల్ఫేడ్ అధికారులకు తీవ్ర గాయాలు

ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం కొడకండ్ల 400 కెవి సబ్ స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయిల్ఫేడ్ అధికారులు తీవ్రంగా గాయపడ్డారు.నంగునూరు మండలం నర్మెట వద్ద ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో మంగళవారం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు ఆయిల్ ఫెడ్ అధికారులు పర్యటన ఏర్పాట్లు పరిశీలించడానికి నర్మెట వెళ్తున్నారు.ఈ క్రమంలో గజ్వేల్ మండలం కొడకండ్ల 400 కె.వి సబ్టేషన్ వద్ద పక్కగా వెళుతున్న మరో కారు సమీపానికి వస్తుండడంతో అధికారులు ప్రయాణిస్తున్న కారు రోడ్డు దిగి చెట్లలోకి వెళ్ళింది.ఈ ప్రమాదంలో ఆయిల్ ఫెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్ కు చేతికి బలమైన గాయాలు తగలగా,జనరల్ మేనేజర్ సుధాకర్,డ్రైవర్ శ్రీనివాసులుకు స్వల్ప గాయాలయ్యాయి.ఇదే ప్రయాణంలో ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమాదం విషయం తెలుసుకొని వెంటనే గాయాల పాలైన వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ యశోదకు తరలించాలని ఆదేశించారు.మంత్రి ఆదేశాల మేరకు గాయాలైన అధికారులను హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సంఘటన తెలుసుకోగానే వైద్య శాఖ అధికారులు అప్రమత్తమై గజ్వేల్ ఆసుపత్రికి తరలివచ్చారు.మంత్రి వెంట సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## స్థానికుల అందరి సహకారంతో విద్యుత్తు లైను ఏర్పాటు

ఎం శ్రీనివాస్ ఏ ఈ విద్యుత్ శాఖ ముదిగొండ



**అక్షర విజేత ముదిగొండ:** ముదిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ మరియు బీసీ కాలనీ మీది నుంచి వెళ్తున్న 11 కెవి విద్యుత్ లైన్ ను మార్చడానికి విద్యుత్ సంస్థ తగిన ఏర్పాట్లు చేసి పని ప్రారంభించగా ముదిగొండ నుంచి గోకినపల్లి వెళ్లే రహదారి వెంట ఉన్న స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,విద్యుత్ శాఖ సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరరావు మరియు నేషనల్ హైవే అథారిటీ ఈ ఈ , ఆర్ అండ్ బీ డిఇ స్థానిక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మి స్థానిక ఎస్ఐ మరియు స్థానిక నివాసులతో చర్చించి వారి యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని ఎవరికి ఇబ్బందులు లేకుండా రోడ్డు కొలతలు వేసి విద్యుత్ లైన్ ను ఏర్పాటుకు అందరి అంగీకరింతో స్తంభాలు వేయ డానికి మార్కింగ్ లు వేయటం జరిగింది.ఈ కార్యక్రమం ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు మరియు వెంకటాపురం గ్రామస్తులు అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.


## స్థానికుల అందరి సహకారంతో విద్యుత్తు లైను ఏర్పాటు

ఎం శ్రీనివాస్ ఏ ఈ విద్యుత్ శాఖ ముదిగొండ




**అక్షర విజేత ముదిగొండ:-** ముదిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ మరియు బీసీ కాలనీ మీది నుంచి వెళ్తున్న 11 కెవి విద్యుత్ లైన్ ను మార్చడానికి విద్యుత్ సంస్థ తగిన ఏర్పాట్లు చేసి పని ప్రారంభించగా ముదిగొండ నుంచి గోకినపల్లి వెళ్లే రహదారి వెంట ఉన్న స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేయగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,విద్యుత్ శాఖ సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరరావు మరియు నేషనల్ హైవే అథారిటీ ఈ ఈ , ఆర్ అండ్ బీ డిఇ స్థానిక మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మి స్థానిక ఎస్ఐ మరియు స్థానిక నివాసులతో చర్చించి వారి యొక్క అభిప్రాయాన్ని తెలుసుకొని ఎవరికి ఇబ్బందులు లేకుండా రోడ్డు కొలతలు వేసి విద్యుత్ లైన్ ను ఏర్పాటుకు అందరి అంగీకరింతో స్తంభాలు వేయ డానికి మార్కింగ్ లు వేయటం జరిగింది.ఈ కార్యక్రమం ఏర్పాటు పట్ల స్థానిక ప్రజలు మరియు వెంకటాపురం గ్రామస్తులు అధికారులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## మట్టి గణపతినే పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం





**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కేసిబి గురుకుల్ ఎలైట్ అకాడమీ స్కూల్ విద్యార్థులకు"మట్టి విగ్రహాలే ముద్దు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వద్దు" అని ప్రిన్సిపల్ నివేదిత విద్యార్థులకు సూచించారు. ఈరోజు పాఠశాలలో విద్యార్థుల చేత మట్టి విగ్రహాలని తయారు చేయించారు పిల్లలు ఎంతో ఆసక్తిగా విగ్రహాలు తయారు చేశారు వివిధ రూపాలలో వారి కళా నైపుణ్యాలను ప్రదర్శించారు. విగ్రహాలు "" చేసేది మట్టితో. ... అలంకరించేది ఆకులతో ... పూజించేది పూలతో ... నిమజ్జనం చేసేది నీటితో... గణపతి అంటే ప్రకృతి ఆకృతి కాదు పకృతి అని మన సనాతన సంస్కృతి. విద్యార్థిలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కొంతం పద్మావతి , ప్రిన్సిపల్ కుర్ర నివేదిత, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను వదిలేసి రోడ్డెక్కి ధర్నా చేస్తున్న శివంపేట మండల రైతన్నలు!!



**అక్షర విజేత, శివంపేట :** యూరియా కోసం తెల్లవారుజాము నుంచే రైతులు, మహిళా రైతులు వందల సంఖ్యలో బారులు తీరారు. యూరియా రాదని తెలుసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివ్వంపేట వ్యవసాయ సహకార సంఘం ముందు ఆందోళన చేసి నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. 40 నిమిషాల పాటు చేసిన రాస్తారోకోతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది నచ్చజెప్పిన రైతులు వినకపోవడంతో స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి చేరుకుని అధికారులతో మాట్లాడి రేపు యూరియా వస్తాదని రైతులకు తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమింపజేశారు. ఈ సందర్భంగా రైతులు, మహిళా రైతులు మాట్లాడుతూ.. వేసిన పంటలకు సమయానికి యూరియా వెయ్యకపోతే దిగబడితో పాటు పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులన్నీ వదులుకొని యూరియా కోసం గంటలకు కొద్ది సమయం కేటాయించి క్యూ లైన్ లో నిలుచుండి మేము పడే బాధ ప్రభుత్వం అధికారులకు కనిపియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం, అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

## బిజెపి పార్టీ మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించిన ఎంపీ రఘునందన్ రావు!!



**అక్షర విజేత, శివంపేట :** భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నూతనంగా బీజేపీ మెదక్ జిల్లా కార్యదర్శిగా అశోక్ సాదుల ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం రఘునందన్ రావు గారు అశోక్ సాదుల ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని తెలియజేశారు. అనంతరం మెదక్ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతం కోసం క%ౌ

## గణేష్ మండపాలకు ఎమ్మెల్యే ధన్ పాల్ ఆర్థిక సహాయం




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు మంగళవారం అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండో రోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది లేకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ బాల గంగాధర్ తిలక్,?ఛత్రపతి శివాజీ మహారాజ్ లను స్ఫూర్తిగా తీసుకొని హిందువులలో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.సెక్యూలర్ ముసుగులో హిందువుల ఐక్యతను విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగ%ౌ

## పండితులందరికీ పదోన్నతులు కల్పించిన ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టి.జి చేసిన ప్రాతినిధ్యం మేరకు బ్యాక్ లాగ్ పోస్టులను జనరల్ కేటగిరీ కింద మార్చి అనతి కాలంలోనే మిగిలిపోయిన తెలుగు 16, హిందీ - 11 ఉర్దూ 1o1 భాషా పండితులందరినీ పదోన్నతులు కల్పించినందుకు అధ్యక్షులు జమీలుల్ల ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ చారిలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, బోధన్ నియోజకవర్గం శాసనసభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విద్యాశాఖ అధికారులందరికీ పండిత పరిషత్ తరపు నుండి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షులు శివ నాగమణి కోశాధికారి సతీష్ వ్యా%ౌ

## సీపీ ఎదుట 28 మంది బైండోవర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆదనపు జిల్లా మెజిస్ట్రేట్, కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ ముందు ఏడు పోలీస్ స్టేషన్లో పరిధిలోని 28మందిని బైండోవర్ చేశారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం,మిలాద్-ఉల్-నబి, దుర్గామాత ఉత్సవం సందర్భంగా సీపీ పి.సాయి చైతన్య ఆదేశాల ప్రకారం డీజేఆపరేటర్లు,డీజే యజమానులు,ట్రబుల్ మాంగర్స్, నిజామాబాద్ డివిజన్,ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్ల లలో గతంలో నమోదైన కేసులలోని నిందితులను వచ్చే ఆరు నెలల పాటు సత్ప్రవర్తన ను కొనసాగించడానికి డీజే యజమానులకు రూ.2లక్షలు,ట్రబుల్ మాంగర్స్ లక్ష,డీజే ఆపరేటర్లకు రూ.50,000/-స్వంత పూచీకత్తు పై బైండోవర్ చేశారు. పూచీకత్తు కాలంలో మళ్ళీ నేరాలు చేసినట్లు అయితే పూచీకత్తు ఇచ్చిన రూపాయలను జప్తు చేయబడుతుందని,లేని యెడల జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. నిజామాబాద్ ఆరో టౌన్ పరిధిల%ౌ

## హెచ్. సి.ఎల్ . టెక్-బి అధ్యర్యంలో ఉద్యోగమేళ

ఇంటర్ విద్యా అధికారి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 2024- 25 సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్ బి సంస్థ, ఇంటర్మీడియేట్ విద్య ఆధ్వర్యంలో ఈ నెల 29 శుక్రవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా ఆధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉద్యోగమేళ లో ఎంపీసీ, బైపిసి, ఎంఈసి, సిఇసి, ఒకేషనల్ కంప్యూటర్ సైన్స్ చేసిన విద్యార్థులు అర్హులు అవుతారని తెలిపారు. ఆగస్టు 29 రోజున ఉదయం 10 గంటలకు వెంకటేశ్వర కంప్యూటర్ ఇన్స్టిట్యూట్,ఆల్ఫోర్స్ కాలేజ్ ముందర, కోటగల్లి కమాన్ ప్రక్కన, వర్నిరోడ్,నిజామాబాద్ లో మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యా ఆధికారి రవికుమార్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ప్రవేట్ కళాశాలలో చదివి 75% మార్క్ లు, మ్యాథమెటిక్స్ లో 60 శాతం మార్కులు పొందిన అభ్యర్థులు తమ పదో తరగతి పాస్ సర్టిఫికెట్, ఇంటర్మీడియట్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు లు ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో పాటు ఒక ఫోటో ఆండ్రాయిడ్ మొబైల్ తో హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు హెచ్.సి. ఎల్. ప్రతినిది సెల్ ఫోన్ నెంబర్ ను 8074065803, 79818 34205 సంప్రదించాలని పేర్కొన్నారు.

# కలర్ విగ్రహాలు వద్దు మట్టి విగ్రహాలు ముద్దు

పర్యావరణాన్ని కాపాడుదాం

మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.జె.ప్రసన్న కుమారి



**అక్షర విజేత గరిడేపల్లి :** మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడుదామని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా,ప్రసన్న కుమారి అన్నారు. మంగళవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ లో పుడమి నాయకులు,పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పిఓపి) విగ్రహాలను నదులు, చెరువులు,కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం పెరుగుతుందని,చేపలు,జలచర ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తాయన్నారు.పరిశుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు.గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా గరిడేపల్లి బస్టాండ్ ప్రయాణికులకు తప్పని తిప్పలు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు





**అక్షర విజేత గరిడేపల్లి :** నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ ని ఉపయోగంలోకి తెచ్చి ప్రయాణికుల తిప్పలు తీర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి బస్టాండ్ నిర్మించిన,ఆర్టీసీ సంస్థ పట్టించుకోకపోవడం వలన నేడు శిధిలావస్థకు చేరిందని వెంటనే మరమ్మత్తు చేసి ప్రయాణికులకు అందుబాటులో తీసుకురావాలని కోరారు.పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సులు ఆపడం వలన ట్రాఫిక్ జామ్ అయి ఆక్సిడెంట్ జరుగుతున్నాయని దీనివలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్ ను వేరే వాళ్ళు కబ్జా చేయక ముందే దానిని ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని,ప్రయాణికులు బయట బస్సులు ఎక్కి దిగటం వలన ఎండకు,వానకు ఇబ్బంది పడుతున్నారని,అదే బస్టాండ్ అయితే ఈ రకమైన ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.ఆర్టిసి అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది,బస్టాండ్లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే మునుముందు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.అనంతరం ఎస్సైకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు,కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు,పంగ గోవిందు, గోధుమల ఈశ్వర చారి,ముండ్ల కోటయ్య,షేక్ పీర్ సాహెబ్,వేషాల ఆంజనేయులు,ఈదయ్య,నాగచారి,నందిపాటి కాశయ్య,ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పంగా సైదులు,మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు

# గణేశ్ ఉత్సవాల్లో డీజేలు నిషేధం

గరిడేపల్లి ఎస్ఐ హెచ్చరిక



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలంలో గణేశ్ ఉత్సవాల సందర్భంగా డీజేలు వాడకూడదని పోలీసులు స్పష్టం చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు డీజే వాడకాన్ని నిషేధించినట్లు స్టేషన్ ఆఫీసర్ చలికంటి నరేష్ తెలిపారు. గతంలో డీజే యజమానులందరినీ తహసీల్దార్ సమక్షంలో బైండ్ ఓవర్ చేసిన విషయాన్ని గుర్తుచేసిన ఆయన, కొందరు యజమానులు ముందుగానే డీజే కోసం అడ్వాన్స్ తీసుకున్నట్లు సమాచారం అందిందని అన్నారు. ఉత్సవాల్లో ఎవరైనా డీజేలు పెట్టినట్లయితే చట్టపరమైన చర్యలతో పాటు వారిని తహసీల్దార్ ఎదుట హాజరు పరచి మళ్లీ బైండవర్ చేస్తామని హెచ్చరించారు. ప్రజా శాంతి భద్రతల కోసం డీజే యజమానులు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ నరేష్ విజ్ఞప్తి చేశారు.

# విఘ్నేశ్వరుడి అలంకారంలో శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు

బాల గణేష్ రూపంలో విద్యార్థులు



**అక్షరవిజేత,పాపన్నపేట :** మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలఆవరణలో బాలలంతా కలిసి బాలగణేష్ రూపంలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. గణేష్ ఆకారంలో కూర్చుని గణనాయక గణదక్షాయ పాటపై డాన్స్ లు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్,పిఈటి ఉపేంద్ర, కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి జగిత్యాల జిల్లాకలెక్టర్ ప్రత్యేక పర్యటన







**అక్షర విజేత,రాయికల్ :** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్‌పూర్, నాయకపు గూడెం గ్రామాలలో వివిధ అభివృద్ధి పనుల కోసం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యేక పర్యటన చేశారు. గ్రామాల్లో ప్రత్యక్షంగా పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, గిరిజన గ్రామాలు మరియు తండాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, సీసీ రోడ్లు,బీటీ రోడ్లు, డ్రైనేజీలు,పాఠశాల భవనాలు, అంగన్వాడీ సెంటర్లు,గ్రామపంచాయతీ కార్యాలయాలు,కమ్యూనిటీ హాళ్లు,వాటర్ ట్యాంకులు మౌలికమై నటువంటి సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్‌కుమార్, డిపిఓ మదన్ మోహన్, పీఆర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ నాగార్జునతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ.!

ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలం కేంద్రంలోని దొంతి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తన సొంత నిధులతో గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి మట్టి వినాయకుల ప్రతిమలను గ్రామ ప్రజలకు అందించడం జరుగుతుంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా సుమారుగా 500 మట్టి విగ్రహాలను తయారు చేయించి గ్రామస్తులకు అందించడానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినాయకులను ప్రతిమలను వాడం వల్ల చెరువులో నిమజ్జనం చేయడంతో చెరువులో ఉండే చాపలు, నీరు కలుషితమై, అనేక వ్యాధులకు దారి తీస్తాయని, పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకుని పూజించే మొదటి పూజ్యుడైన వినాయకుని ఆశీస్సులు మన అందరి పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మట్టి వినాయకుల ప్రతిమలను పంచునటువంటి శ్రీ చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ను శాలువతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి. ఆధ్యాత్మిక, దేవచింతన కార్యక్రమాలను నిర్వహించడంలో శ్రీనివాస్ గుప్తా ముందుంటారని వారు అన్నారు. భవిష్యత్ రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని శ్రీనివాస్ గుప్తాను అభినందించడం జరిగింది. అలాగే శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ దొంతి గ్రామంలోని ప్రధాన రహదారిని బాగు చేయాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది. రోడ్డు విషయంపై సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే రోడ్డు బాగు చేయిస్తానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, గొర్రె వెంకటరెడ్డి, దొంతి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయక్, వంజరి రాహుల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మహిళలు నైపుణ్యంతో లాభసాటి వ్యాపారాలను ప్రారంభించాలి

వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణలు అందిస్తున్న మహిళా ప్రాంగణం సేవలు అభినందనీయం

టేకులపల్లిలోని మహిళ ప్రాంగణం ను సందర్శించి, టైలరింగ్, కంప్యూటర్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ , డ్రోన్ పైలెట్ శిక్షణ ప్రకియ విధానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** మహిళలు లాభసాటి వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా బలోపేతం కావాలని, మరొకరికి ఉపాధి కల్పించే విధంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరం టేకులపల్లి లోని దుర్గాబాయి మహిళా, శిశు వికాస కేంద్రం మహిళా ప్రాంగణంను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. మహిళా ప్రాంగణం పరిసరాలను కలియ తిరిగిన కలెక్టర్, ప్రాంగణానికి కావలసిన మౌళిక సదుపాయాల గురించి మహిళా ప్రాంగణం మేనేజర్ ను అడిగి తెలుసుకున్నారు. మహిళలకు అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులు, ఉపాధి శిక్షణ టైలరింగ్, మల్టీఫర్పస్ హెల్త్ వర్కర్స్ శిక్షణ, ఏఎన్ఎం నర్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, టైపింగ్, ట్యాలీ, అకౌంటింగ్, కంప్యూటర్, డీసీఏ, డీటీపీ, డ్రైవింగ్, బ్యూటిషియన్, మగ్గం వర్క్, తదితర కోర్సులు, టీచింగ్ రూమ్స్, వసతి గృహం, డైనింగ్ హాల్ లను పరిశీలించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు వ్యవసాయ రంగంలో వినూత్న పద్దతుల ద్వారా అధిక ఆదాయం సాధించేందుకు, స్వయం ఉపాధికి అందిస్తున్న డ్రోన్ శిక్షణను కలెక్టర్ పరిశీలించారు. డ్రోన్ పైలెట్ శిక్షణ వివరాలను మహిళలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నేపథ్యంలో మన తెలంగాణ రాష్ట్రం ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదిగి దేశాభివృద్ధికి మనం తోడ్పాటు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 పాలసీతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల వర్క్ ఫోర్స్ పెరగడం చాలా కీలకమని అన్నారు. ఆర్థిక వ్యవస్థలో మహిళలను భాగస్వామ్యం చేయడం వల్ల ప్రగతి చాలా రెట్లు పెరుగుతుందని అన్నారు. వ్యాపారవేత్తలుగా మహిళలు ఎదిగితే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా శిక్షణ తీసుకుంటున్న మహిళలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నర్సింగ్, కంప్యూటర్ విద్య, టైలరింగ్‌లో శిక్షణ పొందుతున్న మహిళలతో పలు అంశాలు చర్చించానని, ఇక్కడ డ్రోన్ వాడకంపై కూడా శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. వ్యవసాయ రంగం ఖమ్మం జిల్లా ఆర్థిక వ్యవస్థకు కీలకమని, 6 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, సంవత్సరానికి సరాసరి 10 లక్షల ఎకరాలు సాగు అవుతాయని అన్నారు. ప్రస్తుతం రైతులకు కూలీలు దొరకడం లేదని, వ్యవసాయ రంగం యాంత్రికరణ వైపు వెళుతూందని, డ్రోన్ వినియోగిస్తే ఒక ఎకరం భూమిలో పురుగు మందు పిచికారీ 15 నిమిషాల్లో చల్లవచ్చని అన్నారు. ప్రస్తుతం డ్రోన్ ద్వారా మందులు పిచ్చికారీ చేయడానికి ఎకరానికి 500 రూపాయల వసూలు చేస్తే మన జిల్లాలో సంవత్సరానికి 150 కోట్ల వరకు గరిష్టంగా వ్యాపార అవకాశాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. డ్రోన్ వాడకం వల్ల ఒక రోజు దాదాపు 15 వేల వరకు సంపాదించవచ్చని, నెలలో 20 రోజులు పని చేస్తే కలెక్టర్ కంటే 3 రెట్లు ఎక్కువ సంపాదించవచ్చని అన్నారు. నానో యూరియా వాడకం డ్రోన్ ద్వారా సాధ్యం అవుతుందని, రాబోయే రోజుల్లో డ్రోన్ వినియోగం పెరుగుతుందని అన్నారు. టీవి, సెల్ ఫోన్ లాగా డ్రోన్ కూడా రాబోయే రోజుల్లో సర్వ సాధారణం అవుతుందని అన్నారు. డ్రోన్ శిక్షణ తర్వాత అభ్యర్థులు తాము ఉపాధి పొందుతూ భవిష్యత్తులో మరొకరికి ఉపాధి అందించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. వ్యాపార రంగంలో లాభార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని, కస్టమర్లలో నమ్మకం కలిగించాలని, వ్యాపారం చేసే సమయంలో మనకు దానిపై సంపూర్ణ అవగాహన ఉండాలని, ఆ దిశగా మన నైపుణ్యతను పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, సిబ్బంది సరస్వతి, స్పందన, మల్లిక, విజయ్ కుమార్, సుధీర్, సుకన్య, మౌనిక, లాలయ్య, జయ, శారద, అనిత, దుర్గారావు, శాంతమ్మ, కళ్యాణి తదితరులు ఉన్నారు.



# మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో మంగళవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉంది, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# స్థానికులతో ప్రాణహాని ఉంది




మీడియా సమావేశంలో ఒంటరి మహిళ ఆవేదన.

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రహరీ గోడ విషయంలో స్థానికుల నుండి తనకు ప్రాణహాని ఉందని ఒంటరి మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం జి జి నడుకుడ గ్రామానికి చెందిన మాడవేడి గోదావరి తన ఆవేదనను వెలిబుచ్చారు.జి జి నడుకుడ గ్రామంలోని తన సొంత ఇంటికి సంబంధించి గ్రామపంచాయతీ అనుమతి ప్రకారం ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. చుట్టుపక్కల వారు ఈ గోడను నిర్మించుకోకుండా అడ్డుకుంటున్నారన్నారు.తమ చుట్టుపక్కల ఉండే కొమరం వెంకటి అతని భార్య నాగమణి, కొమురం లక్ష్మి, మగ్గిడి అలియాస్ బుర్క రవి, జవ్వాజి రాజేశ్వర్ గౌడ్, జవ్వాజి శేఖర్ గౌడ్, బొంగోని రాజా గౌడ్, మగ్గిడి గంగుబాయిలపై పోలీసులు చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల తన ఇంటి వద్దకు వచ్చి వారు గొడవలు చేస్తున్నారని, దుర్భాషలాడుతూ దాడులకు పాల్పడుతున్నారని తనను హత్య చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆమె వాపోయారు. దీనిపై నందిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు మామూలు కేసుగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని గోదావరి ఆరోపించారు. పోలీస్ స్టేషన్లో కేసు నమోదైన తనను వేధించడం లేదని, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారి నుంచి తనకు ఎప్పటికైనా ప్రాణహాని ఉందని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు, జిల్లా పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.!

తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు అని శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా మీ మీ గ్రామాల్లోని పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు జాగ్రత్త తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మార్వో చిన్న అప్పలనాయుడు ను మర్యాద ప్రోగ్రాం కలిసిన

కాంగ్రెస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడాల భాస్కర్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల తహసీల్దారుగా చిన్న అప్పల నాయుడు,నూతన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అమీర్‌పెట్ గ్రామ మాజీ వార్డ్ మెంబర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, కలిసి శాలవతో సత్కరించి మట్టి గణపతి విగ్రహం ఇవ్వడం జరిగింది అలాగే వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాజు ,ఎర్ర నవీన్ కుమార్ మహేశ్వరం,మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు,ఆవుల రమేష్,ఇమ్మడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు,

## శివాని డిగ్రీ కళాశాలలో ఉద్యోగ కల్పనకై ఐసెక్ట్ ఆధ్వర్యంలో జెన్వాక్ట్ సంస్థతో ఒప్పందం







**అక్షర విజేత, కమలాపూర్ :** హసన్ పర్తి మండలం భీమారంలోని స్థానిక శివాని డిగ్రీ కళాశాలలో విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించుటకు మరియు ఉద్యోగాల కల్పన కొరకు కళాశాల యజమాన్యం జెన్వాక్ట్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ తాళ్లపల్లి స్వామి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యం పెంపొందించి భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రవేట్ సంస్థలలో ఉద్యోగాల కల్పనకై మరియు తృతీయ సంవత్సర విద్యార్థులకు మంచి అవకాశం అని పేర్కొన్నారు కళాశాల డైరెక్టర్ డా" వడ్డే సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడానికి ఈ ఒప్పందం ఒక చక్కటి అవకాశం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సురేందర్ రెడ్డి, చంద్రమోహన్, సంతోష్ రెడ్డి, రమేష్, మురళి, రాజు, డా " శివకుమార్ కళాశాల ప్రిన్సిపాల్ డా" నాగూర్ల సంజీవ్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు..

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై పునరాలోచన చేయాలి

పోరాటాలతోనే సమస్యకు పరిష్కారం,వివక్షతకు తెరదించండి

ఐజేయు నగర సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ.



**అక్షర విజేత ఖమ్మం:-** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారని అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై పునరాలోచన చేయాలని, బ్యూరోక్రసి చట్టసభల ప్రతినిధులతో జర్నలిస్టులను సరిపోల్చటం సరికాదనీ సమస్యకు పరిష్కారం పోరాటాలతోనే సాధ్యమవుతుందని ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ అన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం నగర కమిటీ సమావేశం మంగళవారం స్థానిక జడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. యూనియన్ నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామ్ నారాయణ మాట్లాడుతూ మీడియా రంగంలో వచ్చిన మార్పులు కొన్నింటిని హవ్వానిస్తూనే జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, కనీస వేతన అమలు తదితర విషయాలపై యూనియన్ నేతత్వంలో ఆందోళనలు చేపట్టక తప్పదన్నారు. నివాస స్థలాల పట్ల పాలకులు సరైన రీతిలో స్పందించడం లేదని పంపిణీ చేసే అవకాశం ఉన్న చోట కూడా మోకాలు అడ్డున్నారన్నారనీ, నివాస స్థలాల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టులకు సంబంధించి విద్య, వైద్యానికి సంబంధించి ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని హెల్త్ కార్డులు పనిచేయక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో క్యాష్ లెస్ వైద్యం అందించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు పోరాడి సాధించుకున్న హక్కులను హరించి వేస్తున్నారని అన్నారు. నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించాలని సూచించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని అందుకు సిద్ధం కావాలని రామ్ నారాయణ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం వేణుగోపాలరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, నర్వనేని వెంకట్రావు, జిల్లా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైస పాపారావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్ రావు, మహేందర్, స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు. జిల్లా కోశాధికారి జనతా శివానందనగర కార్యదర్శి జనార్ధన చారి, కోశాధికారి ఏలూరి వేణుగోపాలరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నామా పురుషోత్తం, శ్రీనివాసరావు, కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి పుసులూరి సత్యనారాయణ, అప్పారావు, ఖమ్మం టీవీ శ్రీనివాస్, రజిని కుమార్ రెడ్డి, మేడి రమేషు, ఉదయ్ భాస్కర్, సింగం జనార్ధన్, రవి, భాను, ప్రకాష్, నాగేశ్వరరావు, బుర్రి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల గ్రామానికి బస్సులను పొడగించాలని వినతి



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి బస్సులను పొడిగించాలని మంగళవారం గ్రామ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సిఫారసుతో కూడిన లేఖను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్‌కు అందజేశారు. రేగుంట ఇటిక్యాల, రాయికల్ఇటిక్యాల మార్గాల్లో బస్సులను పొడగించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ప్రజలకు రాకపోకలు సులభంగా ఉండేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, నాయకులు సామల్ల వేణు, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, సామాజిక సేవకులు అనుపురం లింబాద్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ ఛైర్మన్ల మార్పుపై మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కేఎల్ఆర్ ఫోన్

ఛైర్మన్ల పదవి కోసం కాంగ్రెస్ లో పెరిగిన ఆశావాహులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** పిఎసిఎస్ ఛైర్మన్ల మార్పుపై వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావుతో ఫోన్లో మాట్లాడారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా కో-ఆపరేటివ్ సొసైటీల కాల పరిమితి ముగిసినందున్న మరో ఆరునెలలు పొడిగింపునకు తెలంగాణ ప్రభుత్వం అనుమతించింది. ప్రస్తుతం అధికారపార్టీ కాంగ్రెస్ ఉండటంతో బ్యాంక్ డైరెక్టర్లు ఛైర్మన్ పదవి కోసం కేఎల్ఆర్, ను ఆశావాహులు సంప్రదిస్తున్నారు. పార్టీ కోసం పని చేసి... అర్హతలు ఉన్న వారికి పట్టం కట్టాలని కిచ్చెన్న భావిస్తున్నారు.ప్రస్తుతం మహేశ్వరం, కందుకూరు మండలాలు, భాగ్యనగర్ బ్యాంకులకు ఛైర్మన్ల పదవి కోసం పోటీ నెలకుంది.ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మలతో మార్పు-చేర్పులపై లక్ష్మారెడ్డి మాట్లాడటం రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువు రుణం తీర్చలేనిది

మా గురువర్యులు రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఆదర్శం

ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్



**అక్షర విజేత ఖమ్మం:-** ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దిన గురువుల రుణం ఎప్పటికీ తీర్చలేనిదని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ అన్నారు. రిటైర్డ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డోలీ రాజనర్సయ్య 86వ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఖమ్మం ఖానాపురం హవేలీ మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రమేష్ మాట్లాడుతూ... నిరంతరం ప్రజలతో కలిసి ఉంటే వృద్ధాప్య ఛాయలు రావు అంటూ రిటైర్డ్ తర్వాత కూడా వ్యాయామం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు దరిదాపుల్లోకి కూడా రావని ఇప్పటి తరానికి గురువర్యులు 86 ఏళ్ల డోలి రాజనర్సయ్య ఆదర్శంగా నిలుస్తున్నారని ఇంటెలిజెన్స్ ఎస్పీ రమేష్ పేర్కొన్నారు. తన గురువు అయిన రాజనర్సయ్య ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారని, నిత్యం వాకింగ్ చేస్తూ ఫిట్నెస్ గా ఉంటున్నారన్నారు. తాను ములుగు జిల్లా వెంకటాపురంలో రాజనర్సయ్య వద్ద చదువుకున్నానని గుర్తు చేసుకున్నారు. తమలాంటి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చిదిద్దినందుకు గురువును ఆయన కొనియాడారు. డోలీ రాజనర్సయ్య ఫిట్‌నెస్, క్రమశిక్షణ ప్రతి ఒక్కరిరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ ఆలేటి శ్రీనివాసరావుతో పాటు సుమారు 100 మంది వాకర్స్ పాల్గొన్నారు. అనంతరం ట్యాంక్‌బండ్ వద్ద మొక్కలు నాటారు.

## డెంగీ పరీక్షలు తప్పనిసరి

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి.

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రభుత్వ ఆస్పత్రులకు ఏ విధమైన జ్వరం కేసు వచ్చినా డెంగీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, ఈ విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో డెంగీ సహా సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులకు ఏ విధమైన జ్వరం కేసు వచ్చినా డెంగీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, ఈ విషయంలో వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. రాట్, వైడోల్ పరీక్షలు పెంచాలని సూచించారు. డెంగీ కేసులు నమోదైన ప్రాంతాల్లో యాంటీ లార్వా కార్యక్రమం నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కూడా విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్నారు.

## ఎదురెదురుగా కార్లు డి కొట్టిన ఘటనలో నలుగురికి గాయాలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామం దిగువ కొండగట్టు కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారిపై మంగళవారం ఎదురెదురుగా కియా సోనెట్,బాలేనో కార్లు ఢీకొన్న ఘటనలో కారులో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి. జగిత్యాల నుండి హైదరాబాద్ వెళుతున్న కారు జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి భర్త ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అడువాల లక్ష్మణ్,అతని స్నేహితుడికి ఇద్దరికీ గాయాలు, హైదరాబాద్ నుండి కొండగట్టు వస్తున్న కారు రంగు నరసింహులు,రంగు విజయ లకు గాయాలు. బాలేనో కారు నడుపుతున్న డ్రైవరు రంగు నర్సింహులు (కొండగట్టు) అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి అడువాల లక్ష్మణ్ యొక్క కారు నీ డీ కొట్టినాడని లక్ష్మణ్ బావమరిది మిట్టపెల్లి సాయి దరఖాస్తు ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## శిక్షణ కేంద్రాల్లోనే యువత నైపుణ్యాత తో కూడిన సాంకేతిక పరిజ్ఞానం

స్వయం ఉపాధి శిక్షణతో పాటు సాంకేతిక పరిజ్ఞానం లోనూ యువత నిష్ణాతులు కావాలి.

యువత సేవా భావం అలవర్చుకోవాలి.

జగిత్యాలనియోజకవర్గఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





**అక్షర విజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో నిరుద్యోగ యువతకు జిఎంఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్తంగా అందిస్తున్న ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, హెూం ఎయిడ్ హెల్త్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం మహారాష్ట్ర మాజీ గవర్నర్ చేన్నమనేని విద్యాసాగర్ రావు "జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్" ఆశయాలతో స్థాపించిన ఈ భవనంలో జి.ఎం.ఆర్ వరలక్ష్మి,ప్రతిమ ఫౌండేషన్ సేవలు అమోఘం అని కొనియాడారు.పలు కోర్సుల్లో శిక్షణ పొందిన నిరుద్యోగ యువత,స్వయం ఉపాధి కోర్సులతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని,నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. హెూం ఎయిడ్ హెల్త్ కోర్స్ యువతులు సేవాభావాన్ని అలవర్చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.మనోహర్,చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇంచార్జీ ఏ.ఎం.రాజురెడ్డి,జిఎంఆర్ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి సాయి శ్రీనివాస్, ప్రిన్సిపల్ మహేష్,ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి, జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేంధర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత, ఏఎంసి చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, స్థానిక నాయకులు, యువతీ,యువకులకు పాల్గొన్నారు.

## పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించిన కలెక్టర్

సిబ్బంది హాజరూ పట్టిక ఓపి రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించి

సమర్థ నిర్వహణకు తగు సూచన చేసిన కలెక్టర్





**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులు పని చేయాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులతో మర్యాదగా మెలుగుతూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సీజనల్ వ్యాధులకు ప్రజలకు వ్యాప్తి చెందకుండా జ్వర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఆకృతి షాపింగ్ మాల్ ఎదుట మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ధన్ పాల్ లక్ష్మీ బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పదిహేను ఏళ్ల నుండి మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కాలుష్య నివారణకు భావి తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని బహుమతి అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు,ఇందూర్ నగరంలో మండపం నిర్వాహకులు కూడా పీఓపీ విగ్రహాలు కాకుండా వీలైనంత వరకు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.కాలుష్య నివారణకు తన వంతు సహకారంగా ఈ సంవత్సరం వెయ్యి మట్టి గణపతులను మండపాలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా ఇందూరు నగర ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ధన్ పాల్ లక్ష్మి బాయి విట్టల్ గుప్త ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో రోడ్డు పై గుంతల తొలగింపు





**అక్షర విజేత, కాప్రా జవహర్ నగర్ :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల సహాయంతో పలు రోడ్లపై ఏర్పడిన గుంతలను జెసిబి తో పూడ్చి మట్టి కట్టలను లెవెల్ చేసి, రాబోవు గణపతి నవరాత్రులకు వాహనాలకు ఇబ్బంది లేకుండా అలాగే నిమజ్జనం సమయంలో విగ్రహం తీసుకెళ్ళే వాహనాలకు ప్రమాదం లేకుండా పలు జాగ్రత్తలు తీసుకున్నారు ఉత్సవ సమితి నాయకులు.ఇంకా ఎక్కడైనా రోడ్డు ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే అధికారుల సహాయంతో దగ్గరుండి సమస్య పరిష్కారం కొరకు కృషి చేస్తామని మీడియాకు తెలియజేశారు.. ఉత్సవ సమితి నాయకులు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో జవహర్ నగర్ పశ్చిమ కన్వీనర్ రాంబాబు దొంతమల్ల, నియోజకవర్గ కో కన్వీనర్లు ఉడుత రజినీకాంత్, కుర్ర పుణ్యరాజు, ఉడుత సంతోష్ లు మరియు స్తానిక కో కన్వీనర్ నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకుల సక్కుబాయి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పిఏసిఎస్ ఛైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేటమండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన ఆకుల పెద్ద వెంకటేష్ అత్తమ్మ ఆకుల సక్కుబాయి ఈరోజు ఉదయం మరణించడం జరిగింది ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న ప్రజల ఆపద్బాంధవుడు శివంపేట్ మండల పిఏసిఎస్ ఛైర్మన్ చింతల వెంకటరామ్ రెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 వేల రూపాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆకుల నరేందర్, ఆకుల శ్రీకాంత్, ఆకుల రాజు, ఎర్రబోయిన గోపాల్, రావెల్లి యాదగిరి, చెల్లి సత్తి, ఆకుల గణేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విగ్రహాలను పూజితం పకృతిని పర్యావరణాన్ని కాపాడుకుందాం



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గోల్లూరి రాజు, ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగ సందర్భంగా పకృతిని మరియు పర్యావరణ సమతుల్యాత దెబ్బతినకుండా పకృతిని కాపాడలనే ఉద్దేశ్యంతో గట్టుపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం లో మట్టి వినాయకుల ప్రతిమలని పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోల్లూరు రాజు, మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలని మరింత బలోపేతం చేసే దిశగా మహేశ్వరం మండల యూత్ కాంగ్రెస్ ఎల్లపుడు ముందుంటూ సేవ కార్యక్రమాలని కొనసగిస్తుంది అన్నారు. కోళ్లపడకల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే రాజశేఖర్, కుడా పాల్గొని వినాయక ప్రతిమలని అందజేశారు మరియు యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడిగాళ్ల శేఖర్, పాల్గొనరు, మహేశ్వరం మండలంలో వివిధ గ్రామాల నుంచి యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొనరు,

# మర్కూక్ పిహెచ్ సి సందర్శించిన అధికారులు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

## మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్



**అక్షర విజేత గజ్వేల్ :** మర్కూక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి సాగర్,ఎంపీడీవో అశోక్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాల పనితీరును,డాక్టర్ శ్రీలక్ష్మి ని అడిగి తెలుసుకుని,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించడం జరిగింది. అనంతరం ఆరోగ్య కేంద్ర పరిధిలో,మలేరియా జ్వరాలు డెంగ్యూ,వైరల్ ఇతర వ్యాధుల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో తీసుకోవలసిన నివారణ చర్యలపై దృష్టి సారించాలని,గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించాలని,ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజాగ్ వెంకటరమణ,సిహెచ్ఓ సుధాకర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నిమర్జనం సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## శేరిగూడ చెక్ డ్యామ్ ను పరిశీలించిన మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గణపతి నిమర్జనం సమయంలో అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలో శేరిగూడ చెక్ డ్యామ్ ను మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కేపివి రాజు పాటు మంగళవారం సాయంత్రం వినాయక నిమర్జనం గూర్చి పరిశీలించి తగుచూచనలు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఇరిగేషన్ ఏఈ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ కానుకగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ విద్యార్థులకు మోదీ కానుకగా మంగళవారం బిజెపి నాయకులు కేంద్రమంత్రి బండి సంజయ్ అందిస్తున్న సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే విద్యార్థినీ విద్యార్థులు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే అధిక శాతం ఉంటారని వారికి ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం స్వప్న, ప్రధానోపాధ్యాయులు ఈ.రాజయ్య,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,బొట్ల ప్రసాద్,సామ మైపాల్ రెడ్డి,కిల్లేటి రమేష్,పన్నాటి మల్లేశం,పొనగంటి గౌతం, కట్కం లత,పొనగంటి రమేష్,సంత శ్రీకాంత్,గుర్రం శ్రీధర్ గౌడ్,పొనగంటి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండలి నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలి

## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు

## జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



**అక్షరవిజేత,పాపన్నపేట :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వాహణలో భాగంగా ఆయా గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలను తప్పకుండా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డివి శ్రీనివాస్ రావు హెచ్చరించారు.

1.గణేష్ విగ్రహ ఏర్పాటు కోసం ప్రజల నుండి డబ్బులను బలవంతంగా వసూలు చేయరాదు. గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారికి సమాచారం ఇవ్వాలి.

2. గణేష్ మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై, యువతులపై" ఈవ్ టీజింగ్" జరుగకుండా చూడవలెను.

3. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డీజే / హైఫై సౌండ్స్ వాడవద్దు. గుండె జబ్బులు, బీపీ ఉన్నవారు, వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదు. సౌండ్ 12 డెసిబెల్స్ దాటరాదు.

4. రాత్రి 10 గంటల తర్వాత లౌడ్ స్పీకర్లు వాడకూడదు. గౌరవ సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలి, ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.

5. డి.జే లు పూర్తిగా నిషేదం తీసుకోవాలి. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత డిఎస్పీ ని సంప్రదించి తప్పని సరిగా పర్మిషన్ తీసుకోవాలి.

6. విధ్యుత్ సరఫరా ఆగకుండా వీధి దీపాలు వెలిగేటట్లు చూడవలెను. షార్టు సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ను ఉపయోగించాలి.

7. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. డయల్ 100కు ఫోన్ చేయాలి లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126-57888 కు తెలపాలి.

8. ప్రతి గణేష్ మండపంలో ఉదయం- రాత్రి కనీసం 2-3 కమిటీ సభ్యులు ఉండాలి. పోలీసులు చెకింగ్ కు వచ్చినప్పుడు కనిపించాలి. అసాంఘిక చర్యలు జరగకుండా చూడాలి.

9. ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.

10.అపరిచితవ్యక్తులగురించిసమాచారం తెలియజేయాలి.

11. మీ దగ్గరలో ఎవ్వరయిన అనుమానస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచూలు వదిలినట్లయితే వాటిని తాకరాదు. అట్టి సమాచారం దగ్గరలోని పోలీస్ అధికారులకు తెలుపండి.

12. గణేష్ మండలి మొక్క పూర్తి వివరములు నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకు వెళ్తారనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలపాలి.

13. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను .

14. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే వేదిక చాలా బలంగా ఉండేటట్లు చూసుకోవాలి. మేకలు, కోతులు, కుక్కలు ఇతర జంతువులు రాకుండా తగు జాగ్రత్తలు తీసికోవాలి.

15. గణేష్ మండలి వద్ద పూజా కార్యాక్రమంలో " క్యూ " పద్ధతి పాటించాలి. "బారికేడ్లను " విధిగా ఏర్పాటు చేసుకోవాలి.

16. ప్రత్యేకంగా లైటింగ్ సౌకర్యం కోసం మంచి నాణ్యత గల వైరు తో ప్లాస్టిక్ పి.వి.సి పైప్ ద్వారా లైటింగ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. పూర్తి సురక్షితమైన కవరుతో ఉన్న ఫ్లడ్ లైట్స్.

17. గణేష్ మండళ్ల వద్ద ఏప్పుడైనా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు, రెండు బకెట్ల ఇసుక ఏర్పాటు చేసుకోవాలి, మరియు "ఫైర్ బాల్స్" సమకూర్చుకోవాలి

18. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా" సంయమనం" పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి.

19. ఎటువంటి " రూమర్స్" (పుకార్ల) ను నమ్మరాదు.

20. ప్రజలకు అసౌకర్యం కలుగ కుండా నిరంతర పోలీస్ నిఘా ఏర్పాటు చేయబడింది.

21. సంబంధిత నిర్వాహకులు అవసరం నిమిత్తం ఉపయోగించుట కొరకు మీ దగ్గరలోని పోలీస్ సిబ్బంది ఫోన్ నెంబర్లను వ్రాసి పెట్టు కోనగలరు.

22. వీలైనంతవరకు మట్టి తో చేసిన, తక్కువ ఎత్తు గల గణపతులను ప్రోత్సహించండి. పర్యావరణాన్ని కాపాడండి.

23. నిర్వాహకులు మండపాల దగ్గర వచ్చే భక్తులను "క్యూ"లో నిలబెట్టవలెను. వారి వాహానాలను పద్దతి ప్రకారంగా పార్కింగ్ చేయించవలెను.

24. గణేష్ భక్తులు, నిర్వాహకులు మద్యపానానికి దూరంగ ఉండవలెను.

25. గణేష్ మండళ్ల వద్ద" పేకాట" ఇతర జూదములు ఆడరాదు.

26. గణేష్ ఉత్సవాలలో" టపాసుల" నిషేదం గలదు.

27. నిమజ్జనం రోజు పోలీసు వారు జారీ చేసిన నియమ నిబంధనలు పాటిస్తూ విగ్రహాన్ని (రథం ను ) "క్యూ" లో ఉండే విధంగా చర్యలు తీసుకోగలరు.

28. ప్రతి రథానికి లైటింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలి.

29. నిమజ్జనం రోజు వీలయినంత వరకు చిన్న పిల్లలు ఉండకుండా చూసుకోవాలి.

30. ఎక్కువ జనసమూహం ఉన్నప్పుడు దొంగతనాలకు ఆస్కారము ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చిల్లర దొంగల పై జాగ్రత్త వహించాలి, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

31. నిమజ్జనం రోజు భజన కార్యక్రమం చేసేవారు సంబంధిత దాన్ని అనుకరిస్తూ భక్తి భావంతో మెలుగవలెను. అనుమతి తీసుకొనవలెను.

32. నిమజ్జనం రోజు వారి అనుకూలంగా బావులలో, చెఱువులలో కాలువలలో లేదా మంజీర మొదలగు చోట్ల వేసేటప్పుడు పెద్దవారు మాత్రమే ముందుకు వెళ్లి విగ్రహన్ని వేయాలి. ప్రత్యేకంగా ఈత వచ్చిన వారు ఉండవలెను. పోలీస్ వారి సూచనల మేరకు నిమజ్జనం చేయవలను.

33. నిమజ్జనం రోజు కొన్ని ప్రాంతాలలో చిన్న పిల్లలు వెల్లడం జరుగుతుంది. అలా కాకుండా ప్రతీ గణేష్ ని నిమజ్జనం చేసే రోజు తప్పక పెద్దవాళ్లు ఉండవలెను. ప్రతీ ఒక్కరు జాగ్రత్తగా వెళ్లి జాగ్రత్తగా ఇంటికి చేరుకోవలెను.

34. కొన్ని మారుమూల గ్రామాలలోని ప్రజలు గ్రామ శివారులో గల చెఱువులో లేదా నీటి కుంటాలలో గణేష్ నిమజ్జనం చేయాడానికి ప్రయత్నిస్తారు. అటువంటి వాటిలో గతంలోనే ప్రొక్లేన్స్ ద్వారా పెద్ద పెద్దగా మట్టి తీసివేయడం వలన అక్కడ నీరు ఎక్కువగా నిల్వ ఉన్నా కాని కొద్దీగా ఉన్నట్లు కనబడును. కావున ఇటువంటి ప్రదేశాలలో సంబందిత పెద్ద వారు సరియైన జాగ్రత్తలు తీసుకోవాలి.

35. అవసరానుకూలంగా సి.సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

36. నిమజ్జనంచేసే సమయంలో ఎవ్వరు కూడా విన్యాసాలు చేయకూడదు. సెల్ఫీలు దిగవద్దు.

37. వినాయక విగ్రహం తీసుకొని వచ్చే రోడ్డులో కానీ వినాయక విగ్రహం తీసుకొని వెళ్లే రూటులో కానీ ఎంత ఎత్తు గలదో అట్టి దారి పొడవున ముందుగానే చూసుకోవాలి. ఎక్కడ ఎలాంటి ప్రమాదము జరగకుండా ముందుగానే అన్ని రకాల జాగ్రత్తలు పాటించవలెను.

38. ప్రజలు పోలీసులకు ఎల్లప్పుడు సహకరించాలని ఎస్ పి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు.

# "విశ్వమాత

## 26 ఆగస్టు మదర్ తెరిసా జన్మదినం.



**అక్షర విజేత ఖమ్మం:-** మదర్ థెరీసా పేరు మనకు ప్రత్యేకంగా పరిచయం అవసరం లేని పేరు. ఎక్కడో వేరేదేశంలో పుట్టి మన భారత దేశానికి విచ్చేసి ఇక్కడ ఎందరో అభాగ్యులను తన అక్కున చేర్చుకుని గొప్ప మనసున్న తల్లిగా వారిని ఆదరించి, ఆఖరికి తన జీవితాన్ని వారి సేవ కోసం పణంగా పెట్టి ఒకానొక సమయంలో యాచన కూడా చేసిన మహోన్నత వ్యక్తి మదర్ థెరీసా. మంచి, మానవత్వం, దయాగుణం, సహాయ తత్వం అనేవి ప్రతిఒక్క మనిషి అలవర్చుకోవాలని భగవంతుడు మనకు ఇంతటి గొప్ప జీవితాన్ని ఇచ్చింది ఎంతో కొంత పరులకు సహాయపడడానికే అని చెప్తుంటారు థెరిస్సా. ఇక ఆమె జీవితం, బయోగ్రఫీ గురించి ఇప్పుడు చూద్దాం. మదర్ థెరీసా అసలు పేరు ఆగ్నేస్ గోక్షా బొజాకు. అల్బేనియా దేశంలో జన్మించిన థెరీసా రోమన్ క్యాథలిక్ తెగకు చెందినవారు. ఆమె 1910, ఆగష్టు 26వ తేదీన ఉస్కుబ్ ప్రాంతంలోని (స్కోబ్జే) ఒట్టోమన్ సామ్రాజ్యంలో జన్మించారు. ఆమె తల్లితండ్రులు నికొల్లే, డ్రానా బ్రోజాక్షిహ్యూ. వారు అల్బేనియా ప్రాంతానికి చెందిన వారు, అక్కడే జీవనం కొనసాగించారు. ఇక థెరీసా కు సరిగ్గా ఎనిమిదేళ్ల వయసులో అనగా 1919లో స్కోబ్జే ని అల్బెనియా ప్రాంతం నుండి తొలగించాలని అప్పటి రాజకీయ పాలకులు నిర్ణయం తీసుకున్న సమావేశం అనంతరం థెరీసా తండ్రి జబ్బుతో మరణించారు. ఆపై థెరీసా ను తల్లి ఒక రోమన్ క్యాథలిక్ గా పెంచారు. అయితే బాల్యంలో జోన్ గ్రాఫ్ క్లూకాస్ చేత రాయబడిన ఆమె జీవిత చరిత్ర ప్రకారం థెరీసా ఎక్కువగా మతప్రబోధనలకు అలానే జీవిత చరిత్ర కథల కు ఎక్కువగా ఆకర్షితులయ్యేవారట. 12 ఏళ్ళ వయసులోనే జీవితాన్ని మతానికి అంకితం చేయాలని భావించిన థెరీసా, ఆపై 18 ఏళ్ళ వయసు వచ్చే సరికి తన ఇంటిని వదిలి సిస్టర్స్ ఆఫ్ లోరెటో అనే మాత ప్రచారకులు సంఘంలో చేరి అక్కడి నుండి పూర్తిగా తన జీవితాన్ని సేవకే అంకితం చేసారు. అనంతరం మన భారత దేశంలోని డార్జిలింగ్, ఆపై 1931 మే 24న సన్యాసినిగా మారారు. మాత ప్రచారకులు సంఘం సెయింట్ అయిన తెరేసే డి లిసే పేరు ఆచరించేలా తన పేరును థెరీసా గా మార్చుకున్నారు. ఆ తరువాత 1937లో కోల్కతా లోని లోరెటో కాన్వెంట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరారు. అయితే ఆ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో పేద వారిని, అన్నార్తులను చూసి ఆమె మనసు ఎంతో చలించిపోయింది. తన జీవితాన్ని సేవకే అంకితం చేసారు. 1943లో ఏర్పడిన కరువు పరిస్థితులు కలకత్తా ప్రజల్లో ఎందరినో మరింత పేదవారిని చేసాయి. ఇక 1946లో కేవలం కాన్వెంట్ లో ఉపాధ్యురాలిగానే కాక తనవంతుగా ప్రజలకు సేవ చేయాలనీ తలచి తన సాంప్రదాయ లోరెటో అలవాటును వదిలి ఎంతో నిరాడంబరమైన నీలపు అంచుగల తెల్ల చీరను ధరించి, అనంతరం భారతదేశ పౌరసత్వం స్వీకరించి అక్కడి నుండి మురికివాడల్లోకి ప్రవేశించి పేద వారికి సేవ చేయడం ఆరంభించారు. ఆపై మోతిజిల్ ల ఒక పాఠశాలను ప్రారంభించి అన్నార్తులను ఆదుకోవోడం మొదలెట్టారు. అయితే ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలు అప్పటి అధికారులను ఎంతో ఆకర్షించాయి. 1950 అక్టోబర్ లో వాటికన్ అనుమతితో మతగురువుల సంఘం ఆవిర్భవించింది, అయితే అదే తదనంతరం మిషినరి ఆఫ్ చారిటీస్ గా రూపాంతరం చెందింది. 1952 లో కోల్కతా లోని పాడుబడిన హిందువుల దేవాలయాన్ని అధికారుల అనుమతితో పేదల ధర్మశాల గా ఆమె మార్చారు. ఇక అక్కడి నుండి ఎందరో అనాధలను తమ సంస్థ ద్వారా అక్కున చేర్చుకుని ఎందరికో నూతన జీవితాన్నిచ్చారు థెరీసా. అంతేకాక భయంకరమైన కుష్టువ్యాధి గ్రస్తులను సైతం ఆమె ఆదరించి వారిని అక్కున చేర్చుకున్నారు. అయితే రాను రాను ఆమె చారిటీస్ సంస్థ ఎందరినో ఆకర్షించి విరాళాలను అందుకుంది. ఆపై 1968లో రోమ్, టాన్జానియా, ఆస్ట్రియా, అలానే 1970లో ఆసియా, ఆఫ్రికా, యూరోప్ లోని పలు దేశాలు అలానే యునైటెడ్ స్టేట్స్ లోని పలు ప్రాంతాలకు ఆమె సంస్థ సేవలు విస్తరించాయి. మధ్యలో ఆమెపై పలువురు విమర్శలు గుప్పించినప్పటికీ అవేవి లక్ష్య పెట్టకుండా సేవే తన మార్గం అని ఆమె ముందుకు సాగారు. ఆపై ఇథియోపియా లో ఆకలి బాధలతో అల్లడుతున్న అన్నార్తులను ఆదుకోవడం, ఇజ్రాయిల్ సైన్యానికి పాలస్తీనా గెరిల్లాలు మధ్య కాల్పులు జరిగిన సమయంలో ఒక వైద్యశాలలో చిక్కుకుపోయిన దాదాపుగా 37 మంది పిల్లలను ఆమె కాపాడారు. 1962 లో పద్మశ్రీ బహూకరించడం ద్వారా శతాబ్ద మూడో భాగంలో అందరికంటే ముందుగా భారత ప్రభుత్వం ఆమెను గుర్తించింది. తరువాతి దశాబ్దాలలో వరుసగా ఆమె అంతర్జాతీయ అవగాహనకు గాను జవహర్లాల్ నెహ్రూ పురస్కారాన్ని 1972 లోను, భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను 1980 లోను అందుకున్నారు. ఆమె జీవిత చరిత్రను ఇండియన్ సివిల్ సర్వీసు అధికారి ఐన నవీన్ చావ్లా రచించి, 1992 లో ప్రచురించారు దక్షిణ లేదా తూర్పు ఆసియా దేశాల వారికి ఇచ్చే ఫిలిప్పీన్స్ కు చెందిన రామన్ మాగ్సేసే పురస్కారాన్ని 1962 లో మదర్ థెరీసా అంతర్జాతీయ అవగాహనకు గాను అందుకున్నారు శాంతికి విఘాతం కలిగించే పేదరికాన్ని, దుఃఖాన్ని తొలగించేందుకు ఆమె చేసిన కృషికి 1979 లో మదర్ థెరీసాకు నోబెల్ శాంతి బహుమతి అందచేసారు. బహుమతి గ్రహీతలకు మర్యాద పూర్వకంగా ఇచ్చే సాంప్రదాయ విందును నిరాకరించి %వి%192,000 నిధులను భారత దేశం లోని పేద ప్రజలకు ఇవ్వవలసినదిగా కోరుతూ, భౌతికపరమైన బహుమతులు ప్రపంచంలోని అవసరార్థులకు ఉపయోగపడినపుడే వాటికి ప్రాముఖ్యత వుంటుందని ఆమె అన్నారు.

# వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ ప్రశాంతంగా జరుపుకోవాలని

## పిస్ కమిటీ సమావేశంలో తాండూర్ రూరల్ సీఐ నగేష్



**అక్షర విజేత, తాండూరు :** వినాయక చవితి వేడుకలు మిలాద్ ఉన్ నబీ పండగలు కులమతాలు బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు సహకరించుకోవాలని తాండూర్ గ్రామీణ సీఐ నగేష్ తెలిపారు. బషీరాబాద్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం రోజు బషీరాబాద్ ఎస్ఐ నుమన్ అలీ ఆధ్వర్యంలో పలువురురాజకీయ నాయకులు, మండపాల నిర్వాహకులు, సంఘాల నాయకులు, యువకులు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ నగేష్ శాంతి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో తాండూర్ రూరల్ సీఐ నగేష్ మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాలలో మండపాల నిర్వహకులు తప్పకుండా ప్రభుత్వము రూపొందించిన లింకులో వివరాలన్నీ తప్పకుండా నమోదు చేయాలి. డీజేలు వాడకుండా చిన్న సౌండ్ తో భక్తి శ్రద్దలతో భజనలు చేసుకోవాలి, మండపాల దగ్గర ట్రాఫిక్కుకు ఆటంకం లేకుండా పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలి, విగ్రహ నిమజ్జనం చేసే రోజు పోలీసువారికి సమాచారం ఇవ్వాలి గ్రామపంచాయతీ మరియు పోలీసు వారు అధికారిక నిమజ్జన స్థలాలను మాత్రమే వినియోగించుకోవాలని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్, వెంకటేష్ మహారాజ్ ఎస్ఐ, రవీందర్ సింగ్, రజాక్,రాజు కులకర్ణ, పోలీస్ సిబ్బంది లోక్య నాయక్, నర్సింలు, నాగేంద్రయ్య, నర్సమ్మ,పలువురు రాజకీయ నాయకులు,వివిధ గ్రామాలనుంచి వచ్చిన యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జన్మదిన వేడుకలను ఘనంగా జరిపిన ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్





**అక్షర విజేత ఖమ్మం:-** స్థానిక బల్లేపల్లి లోని ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల లో మదర్ థెరీసా జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడమైనది. విద్యార్థినులు మదర్ థెరీసా వేషధారణలో వచ్చి అందరికి మరోసారి మదర్ థెరీసా ని గుర్తుకు తేవడమైనది. ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాల కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ రెవరెండ్. ఫాదర్. రాజా రెడ్డి మదర్ థెరీసా చిత్ర పటానికి పూలమాల వేసి ప్రసంగిస్తూ " మదర్ థెరీసా చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేసి, విద్యార్థులుగా మీరంతా సేవా తత్పరత గుణాన్ని అలవరుచుకోవాలని, ఎదుటి వారికి సేవ చేస్తే దేవునికి చేసినట్లేనని విద్యార్థులకు ఉద్బోధించారు. అదేవిదంగా అనాథ ఆశ్రమమును సందర్శించి, వృద్ధులకు మరియు మానసిక వికలాంగులకు పండ్లు మరియు ఫలహారాలను పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయబృందం పాల్గొన్నార

# ఎస్ ఎల్ ఎన్ కుటుంబ సభ్యులకు వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు!



**అక్షర విజేత, శివంపేట :** వినాయక చవితి పర్వదినాన ఆ గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఎస్ ఎల్ ఎన్ ప్రాపర్టీస్ చైర్మన్ కిరణ్ మై, మరియు ఎస్ ఎల్ ఎం ప్రాపర్టీస్ ఎండి జలగం రాకేష్ గణపతి దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు. కస్టమర్లకు శ్రేయోభిలాషులకు అసోసియేట్ మిత్రులకు కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా వినాయక చవితి శుభాకాంక్షలు అని ఆ గణపతి దేవుని ఆశీర్వాదం అందరి పైన ఉండాలని ఆ దేవుని కోరుకుంటున్నాము అని అన్నారు.

# తాండూర్ నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## ఆర్బిఓల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత, తాండూరు :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్బిఓల్ మేనేజింగ్ డైరెక్టర్ సరళ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు తాండూర్ నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను తొలగించి శుభఫలితాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. మతసామరస్యాన్ని పెంపొందించే ఈ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని, వినాయక చవితి పర్వదినం పర్యావరణహిత పండుగ కావాలని, మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని నామ పిలుపునిచ్చారు. వినాయకుడి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి జీవితంలో సకల విజయాలు సాధించేందుకు గణనాయకుడి కృప లభించాలని నామ కోరుకున్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సవరించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

# 1 ముకేశ్ 2 అదానీ

**రూ.8.6 లక్షల కోట్ల సంపదతో ఆసియా శ్రీమంతుడు**

**రూ.8.4 లక్షల కోట్లతో ఆ తర్వాతి స్థానంలో గౌతమ్**

**దేశ జీడీపీలో మూడోవంతు 284 మంది కుబేరుల సంపద**

**హురున్ ఇండియా జాబితాలో వెల్లడి..**






దేశీయ శ్రీమంతుడు ముకేశ్ అంబానీ సంపద హారతి కర్పూరంలా కరిగిపోయింది. గడిచిన ఏడాదికాలంలో ఆయన సంపద 13 శాతం తరిగిపోయి రూ.8.6 లక్షల కోట్లకు పరిమితమైనట్లు ప్రస్తుత సంవత్సరానికిగాను హురున్ ఇండియా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అయినప్పటికీ దేశీయ శ్రీమంతుల జాబితాలో తొలిస్థానంలో నిలిచినట్లు పేర్కొంది. కానీ, ప్రపంచవ్యాప్తంగా 100 బిలియన్ డాలర్ల సంపద కలిగిన కుబేరుల జాబితా నుంచి వైదొలిగినప్పటికీ ఆసియా కుబేరుడిగా కొనసాగుతుండటం విశేషం. కానీ, ఇదే సమయంలో అదానీ గ్రూపు చైర్మన్ గౌతమ్ అదానీ లక్ష కోట్ల రూపాయల సంపదను పోగేసుకొని ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచినట్లు నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది జనవరి 15తో ముగిసిన ఏడాదికాలంలో గౌతమ్ అదానీ రూ.8.4 లక్షల కోట్ల సంపదను కలిగివున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం భారత్‌లో 284 మంది బిలియనీర్లు ఉండగా, వీరి సంపద ఏడాది ప్రాతిపదికన 10 శాతం ఎగబాకి రూ.98 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. లేదా దేశ జీడీపీలో మూడోవంతు వీరివద్ద ఉన్నది.

### చైనాను అధిగమించిన భారత్...

భారత్ మరో రికార్డు సృష్టించింది. కుబేరుల సరాసరి సంపదలో తన పొరుగు దేశమైన చైనాను అధిగమించి రికార్డు నెలకొల్పింది. భారత్‌లో ఒక్కొక్కరి సంపద రూ.34,514 కోట్లు కాగా, అదే చైనాలో ఇది రూ.29,027 కోట్లుగా ఉన్నది. మరోవైపు, 175 మంది బిలియనీర్ల సంపద పెరగగా, 109 మంది సంపద హరించుకుపోయింది.

### ప్రపంచ కుబేరుడిగా ఎలాన్ మస్క్....

టెస్లా అధినేత ఎలాన్ మస్క్ 420 బిలియన్ డాలర్ల వ్యక్తిగత సంపదతో ప్రపంచ కుబేరుల జాబితాలో తొలిస్థానంలో నిలిచారు. గడిచిన ఏడాదికాలంలో ఈ సంస్థ అంచనాలకుమించి రాణించడం వల్లనే సంపద భారీగా పెరగడానికి ప్రధాన కారణం. అలాగే ఈ జాబితాలో 266 బిలియన్ డాలర్లతో అమెజాన్ ఫౌండర్ జెఫ్ బెజోస్ రెండో స్థానంలో నిలువగా.. మెటా కో-ఫౌండర్, సీఈవో మార్క్ జుకర్‌బర్గ్(242 బిలియన్ డాలర్లు), ఒరాకిల్ కో-ఫౌండర్ ల్యారీ ఎల్లిసన్(203 బిలియన్ డాలర్లు), బర్క్‌షైర్ హ్యాథ్‌వేస్ సీవో వారెన్ బఫెట్(167 బిలియన్ డాలర్లు) ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు.

## రాణించిన బ్యాంకింగ్ షేర్లు లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిశాయి. ఆటో దిగుమతులపై 25 శాతం టారిఫ్‌లు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ప్రకటించడంతో మార్కెట్లు గురువారం ఉదయం నష్టాల్లో మొదలయ్యాయి. బ్యాంకింగ్ రంగంలో కొనుగోళ్లు కనిపించాయి. ఆటో, ఫార్మా, టెలికాం షేర్లు సహా మిగతా అన్నిరంగాల సూచీలు లాభాల్లోనే ట్రేడయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 77,087.39 పాయింట్ల వద్ద నష్టాల్లోనే మొదలైంది. ఇంట్రాడేలో 77,082.51 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న సెన్సెక్స్.. గరిష్ఠంగా 77,747.46 పాయింట్లకు పెరిగింది. చివరలో 317.93 లాభంతో 77,606.43 వద్ద ముగిసింది. ఇక నిఫ్టీ 105.10 పాయింట్లు లాభపడి 23,591.95 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం పెరగ్గా.. స్మాల్ క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం వృద్ధిని నమోదు చేసింది. ట్రంప్ టారిఫ్‌లపై అనిశ్చితి కారణంగా ఫార్మా స్టాక్స్ ఒత్తిడికి గురయ్యాయి. ఆటో ఒకశాతం తగ్గగా.. ఫార్మా 0.4శాతం పతనమైంది. ఇక మిగతా అన్నిరంగాల సూచీలు పెరిగాయి. మీడియా, చమురు, గ్యాస్, రియాల్టీ ఒక్కొక్కటి ఒక శాతం వరకు పెరిగాయి. నిఫ్టీలో హీరో మోటోకార్ప్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ లాభాలను ఆర్జించగా.. టాటా మోటార్స్, సన్ ఫార్మా, ఐషర్ మోటార్స్, మారుతి సుజుకి, భారతి ఎయిర్‌టెల్ నష్టపోయాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ, హ్యాపీయెస్ట్ మైండ్స్, మెట్రో బ్రాండ్స్, మహీంద్రా లైఫ్, బజాజ్ ఎలక్ట్రికల్స్, జెన్సోల్ ఇంజినీరింగ్, వక్రంగీ, టీసీఐ ఎక్స్‌ప్రెస్, శివ సిమెంట్, రోలెక్స్ రింగ్స్, ఎక్స్‌ప్లియో సొల్యూషన్, బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్, సుయోగ్ టెలి, గెలాక్సీ సర్ఫ్యాక్టెంట్స్ తదితర 460 స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

**వచ్చే వారం నుంచి అమల్లోకి కొత్త పన్ను**




అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు. ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

### ప్రాణసంకటంగా ఆటోమొబైల్...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది. ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.

### కుప్పకూలిన ఆటో షేర్లు...

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి. మొత్తంగా ఆటో ఇండెక్స్ ఒక్క శాతం తగ్గి 48,220.85కి పడిపోయింది. వీటితోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థల షేర్లు కూడా ఒత్తిడికి గురయ్యాయి. సోనా బీఎల్‌డబ్ల్యూ షేరు 5.89 శాతం నష్టపోగా, సంవర్ధన్ మథర్‌సన్ ఇంటర్నేషనల్ 2.22 శాతం, భారత్ ఫోర్జ్ 2.30 శాతం, ఏఎస్‌కే ఆటోమోటివ్ లిమిటెడ్ 1.83 శాతం, రామ్‌కృష్ణ ఫొర్జింగ్స్ షేర్లు పతనం చెందాయి.

### సుంకాలను తగ్గిస్తాం: భారత్...

కొన్ని అమెరికా ఉత్పత్తులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. అయితే అగ్రరాజ్యం అమెరికా ఒత్తిడికి తలొగ్గి ఈ నిర్ణయం తీసుకోలేదని ప్రభుత్వ వర్గాలు స్పష్టంచేశాయి. 23 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు ప్రతియేటా భారత్ దిగుమతి చేసుకుంటున్నది. ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా దిగుమతి చేసుకునే వస్తువులపై టారిఫ్‌ను 55 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి.

# హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ టాప్-10లో అంబానీకి దక్కని చోటు అదానీ ఏ స్థానంలో ఉన్నారంటే..!



హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్-2025 టాప్-10 సంపన్నుల జాబితాలో ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అబానీ స్థానం కోల్పోయారు. గత సంవత్సరంతో పోలిస్తే పెరిగిన అప్పుల కారణంగా అంబానీ సంపద రూ.లక్ష కోట్లు తగ్గింది. దాంతో ఆయన టాప్-10 నిష్క్రమించగా.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని ఆయన నిలబెట్టుకున్నారు. ఈ జాబితాలో టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన మొత్తం సంపద ఊహించని విధంగా 82శాతం పెరిగి.. 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇక 266 బిలియన్ డాలర్ల సంపదతో అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ రెండోస్థానంలో ఉన్నారు. 242 బిలియన్ డాలర్లతో మెటా సీఈవో జుకర్‌బర్గ్ మూడో స్థానంలో ఉన్నారు. మరో వైపు రూ.3.5లక్షల కోట్ల సంపదతో హెచ్‌సీఎల్‌కు చెందిన రోష్నీ నాడార్.. టాప్-10 సంపన్న మహిళల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆమె తండ్రి శివ్ నాడార్ ఇటీవల హెచ్‌ఎస్‌ఎల్ 47శాతం వాటాను ఆమె పేరిట బదిలీ చేయడంతో ఐదో స్థానానికి చేరుకున్నారు. టాప్-10 జాబితాలో చోటు కోల్పోయిన ముఖేశ్ అంబానీ.. ఆసియాలో సంపన్నుడిగా కొనసాగుతున్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇంధన, రిటైల్ వ్యాపారాలతో ఇబ్బందిపడుతున్నది. నష్టాల నేపథ్యంలో రిలయన్స్ గ్రూప్ చైర్మన్ సంపద తగ్గింది. అలాగే, హురున్ జాబితాలో భారత్‌లో అంబానీ కుటుంబం తొలి స్థానంలో నిలిచింది. సంపద 13 శాతం తగ్గినా.. రూ.8.6 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత గౌతమ్ అదానీ కుటుంబం రెండో స్థానంలో నిలిచింది. గత సంవత్సరంలో అదానీ నిరకర విలువ దాదాపుగా రూ.లక్ష కోట్లు పెరిగింది. ప్రస్తుతం అదానీ కుటుంబం ఆస్తులు రూ.8.4లక్షల కోట్లు. రోష్నీ నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్‌కు చెంది దిలీప్ సంఘ్వీ కుటుంబం రూ.2.5 లక్షల కోట్లుగా ఉన్నది. ఆయన సంపద 21శాతం పెరగడంతో ఈ జాబితాలో ఐదోస్థానంలో నిలిచారు. అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా కుటుంబం (రూ.2.0లక్షల కోట్లు) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. సైరస్ పూనావాలా కుటుంబం (రూ.2లక్షల కోట్లు), నీరజ్ బజాజ్ ఫ్యామిలీ (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా కుటుంబం (రూ.1.4 లక్షల కోట్లు) , రాధా కిషన్ దమానీ కుటుంబం (రూ.1.4లక్షల కోట్లు)తో టాప్-10లో చోటు దక్కించుకున్నారు. గత సంవత్సరంలో పోలిస్తే బిలియనీర్ల సంఖ్య పెరిగి 284కు చేరింది. గతంలో బిలియనీర్ల జాబితాలో ఉన్న 27 మంది సంపద కోల్పోయినా.. మొత్తం సంపన్నుల సంఖ్య పెరగడం విశేషం. వీరి వద్ద మొత్తం ఉన్న సంపద రూ.98లక్షల కోట్లు. 90 మంది బిలియనీర్లతో ముంబయి అగ్రస్థానంలో కొనసాతున్నది. 'బిలియనీర్స్ క్యాపిటల్ ఆఫ్ ఆసియా' టైటిల్‌ని ముంబయి కోల్పోగా.. చైనాలో షాంఘై నగరం దక్కించుకున్నది.

# అమెరికాకు.. జీ హుజూర్ డిజిటల్ ట్యాక్స్ రద్దు..ఏప్రిల్ 1 నుంచే అమలు

**గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర అమెరికా సంస్థలకు లాభం**

**ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గుతున్న మోదీ సర్కారు**

**ఖజానా ఆదాయానికి వేల కోట్ల రూపాయల్లో గండి**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నది సాధిస్తున్నారు. ఇతర దేశాల సంగతెలా ఉన్నా.. భారత్ మాత్రం ట్రంప్ ఆంక్షలకు తలొగ్గింది. ఏప్రిల్ 2 నుంచి ప్రతీకార సుంకాలు ఉంటాయంటూ అగ్రరాజ్యాధినేత చేసిన హెచ్చరికలకు మోదీ సర్కారు బాగానే భయపడిపోతున్నది మరి. అమెరికా వస్తూత్పత్తులపై ఇప్పటికే దిగుమతి సుంకాలను మినహాయించడం లేదా తగ్గిస్తూ వచ్చిన కేంద్రం.. ఇప్పుడు అక్కడి టెక్ కంపెనీలకూ భారీ లాభాల్ని కట్టబెడుతూ డిజిటల్ ట్యాక్స్‌ను రద్దు చేసింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధికారికంగా ప్రకటించారు. ఏప్రిల్ 1 నుంచి 'గూగుల్ ట్యాక్స్'గా పాపులరైన ఈ డిజిటల్ ట్యాక్స్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్టు చెప్పేశారు.

### వేల కోట్లలో నష్టం...

2016 జూన్ 1న ఆన్‌లైన్ అడ్వర్టైజింగ్‌పై డిజిటల్ ట్యాక్స్ లేదా లెవలింగ్ ఫీ, ఈక్వలైజేషన్ లెవీని కేంద్రం తీసుకొచ్చింది. అంతేగాక 2020లో ఈ పన్ను పరిధిని మరింతగా విస్తరించింది. దేశీయంగా ఎలాంటి కార్యకలాపాలు లేకున్నా భారతీయ వినియోగదారుల నుంచి పెద్ద ఎత్తున ఆదాయాన్ని దక్కించుకుంటున్న గూగుల్, ఎక్స్, మెటా, అమెజాన్ తదితర విదేశీ డిజిటల్ సంస్థలే లక్ష్యంగా 6 శాతం పన్నును విధించారు. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25)లోనే దీనిద్వారా కేంద్రానికి దాదాపు రూ.3,343 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ట్రంప్ సర్కారు తమ దేశ టెక్నాలజీ సంస్థలపై అడ్డగోలుగా భారత్ పన్నులు వేస్తోందని మండిపడుతున్నది. ప్రతీకార సుంకాల హెచ్చరికల సందర్భంగా ఈ విషయాన్ని నొక్కిచెప్పింది కూడా. ఈ నేపథ్యంలో ఆర్థిక బిల్లు 2025కి చేసిన 59 సవరణల్లో ఈ డిజిటల్ ట్యాక్స్‌ను ఎత్తివేస్తున్నట్టు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరగగా, వచ్చే నెల మొదలు ఈ పన్నుకు బ్రేక్ పడనున్నది. ఇదే జరిగితే గూగుల్, మెటా, ఎక్స్, అమెజాన్ వంటి అమెరికా సంస్థలకు వేల కోట్ల రూపాయలు అప్పనంగా మిగిలినట్టే. ఇదే సమయంలో ఖజానా ఆదాయానికీ గండి పడ్డట్టే. నిజానికి లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టేటప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి మాట్లాడుతూ.. గత ఏడాదే ఈ-కామర్స్ లావాదేవీలపై 2 శాతం లెవలింగ్ ఫీజును తొలగించామని, ఇప్పుడు ఆన్‌లైన్ ప్రకటనలపై పడుతున్న 6 శాతం డిజిటల్ ట్యాక్స్‌నూ ఎత్తివేస్తున్నామని గొప్పగా చెప్పుకొచ్చారు. తద్వారా మన చట్ట సభల నుంచే అమెరికాను మెప్పించే ప్రయత్నం మోదీ సర్కారు చేసేసింది.

### ట్రంప్ భేటీలోనే..

గత నెలలో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా 2030కల్లా ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అయితే మేము ప్రతీకార సుంకాలకు దిగితే భారత్‌పైనా ఆ ప్రభావం ఉంటుందని ట్రంప్ అన్నారు. ఈ నేపథ్యంలో మోదీ.. వచ్చీరాగానే కొన్నింటిపై సుంకాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకుని కోతలు పెట్టారు.

### నిపుణుల మాటేంటి?

భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న జనరిక్ ఔషధాలతో అమెరికన్ల వైద్య ఖర్చులు 60 నుంచి 70 శాతం తగ్గుతున్నాయని ఆర్థిక విశ్లేషకులు గుర్తుచేస్తున్నారు. అలాంటప్పుడు వీటిపై సుంకాలు వేస్తే అక్కడి ప్రజానీకానికే ఇబ్బందని అంటున్నారు. ఇక అమెరికా ప్రయోజనాల కోసం మన ఆదాయాన్ని వదులుకోవాల్సిన అవసరం ఎంతమాత్రం లేదని అంటున్నావారూ ఉన్నారు. ఐటీ, ఆటో, స్టీల్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలకు వచ్చిన ఇబ్బందేమీ లేదని, ప్రపంచ దేశాలు అమెరికాతో ఎలా వ్యవహరిస్తున్నాయో.. అలాగే భారత్ కూడా ఉండాలని సూచిస్తున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com